


మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలి

గాంధారి, ఆగస్టు 2: యువత పెడదారి పట్టకుండా డ్రగ్స్, గంజాయి, మత్తు పదార్థాలు వాడకుండా భావి జీవితాన్ని నాశనం చేసుకోవద్దని రాష్ట్ర యాంటి నార్కోటిక్స్ డీఎస్పీ సోమనాథం అన్నారు. శుక్రవారం స్థానిక ఏకలవ్య మోడల్ స్కూల్‌లో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని వాటికి అలవాటు పడితే బానిస అవుతారని అన్నారు. తల్లిదండ్రులు ఎంతో కష్టపడి పిల్లల భవిష్యత్తు కోసం చదివిపిస్తే ఆ చదువు విలువ ఏంటో భవిష్యత్తులో అర్థమవుతుందని అన్నారు.

ఖాళీ జాగా.. వేసేయ్ పాగా!



పట్టణ శివారులో కబ్జాకు గురైన ప్రైవేట్ స్థలం

- జిల్లాలో ప్రభుత్వ, ప్రైవేట్ భూముల కబ్జా
- ఏళ్ల తరబడి ఖాళీ స్థలం కనిపిస్తే చాలు పాగా వేసేందుకు కుట్రలు
- అధికారులను మాయ చేసేందుకు సర్వే నెంబర్ల మార్పు
- నకిలీ ధ్రువపత్రాలు సృష్టించి కబ్జా స్థలాలను అమ్మకానికి పెడుతున్న అక్రమార్కులు
- కబ్జా చేసిన స్థలంలో ఇళ్లు నిర్మించి అమ్మకాలు సైతం జరుపుతున్న పరిస్థితి
- రిజిస్ట్రేషన్, ఇంటి నిర్మాణం చేసే వరకు అసలు భూ యజమానులకు తెలియని పరిస్థితి
- కబ్జా చేసేందుకు, భూ యజమాని బ్యాక్ గ్రౌండ్ ఎంక్వైరీకి ప్రత్యేక టీములు
- భూ కబ్జాలకు పాల్పడుతున్న వారిపై కేసులు పెడుతున్న ఆగని భూ ఆక్రమణలు

కామారెడ్డి, ఆగస్టు 2(ఆంధ్రజ్యోతి):

భూ బకాసురుల దాహానికి పేద, మధ్య తరగతి ప్రజలు భూములు కోల్పోయి ఆగమవుతున్నారు. పైసా పైస కూడబెట్టి ఓ స్థలాన్ని కొనుగోలు చేసి అందులో ఇళ్లు నిర్మించుకుందామని ప్రణాళికలు చేసుకునే సమయంలోనే ఆ స్థలాల్లో గద్దల్లా వాలుతూ కబ్జా చేస్తున్నారు. రిజిస్ట్రేషన్, ఇంటి నిర్మాణం జరిగే వరకు కూడా అసలు భూ యజమానులకు తెలియని పరిస్థితి సృష్టిస్తున్నారంటే ఏ తరహాలో భూ బకాసురులు పెట్రేగిపోతున్నారని అర్థం చేసుకోవచ్చు. కామారెడ్డి మున్సిపల్ పరిధిలోని కొందరు భూ కబ్జాదారులతో ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు. సదరు వ్యక్తులు తమ అనుచరులను లేదంటే ప్రత్యక్షంగా వారే ఉంటూ కబ్జా చేసిన స్థలంలో ఏకంగా ఇల్లు నిర్మించి తక్కువ ధరకే ఆ ఇంటిని అమ్మకాలు జరిపి భూ యజమానికి, ఇళ్ల కొనుగోలు చేసిన వ్యక్తికి గొడవపెట్టి డబ్బులు మాత్రం కబ్జా కోరులు తీసుకుంటున్నారు. ఈ తరహా దందా కామారెడ్డిలో చోటు చేసుకుంటున్నాయి. అయితే ఈ మధ్య కాలంలో భూ అక్రమాలకు పాల్పడుతున్న వారిపై పోలీసులు చర్యలు తీసుకుని కటకటాల్లోకి పంపుతున్నారు. అయినప్పటికీ భూ కబ్జాదారుల ఆగడాలు మాత్రం ఆగడం లేదు.

కోట్లు విలువ చేసే ప్రభుత్వ స్థలం కబ్జాకు యత్నం

కామారెడ్డి మున్సిపల్‌తో పాటు శివారు ప్రాంతాల్లో ప్రభుత్వ, ప్రైవేట్ భూములు కబ్జా చేస్తూ పెద్దఎత్తున భూ దందాకు తెరలేపుతున్నారు. కామారెడ్డి గాంధీగంజ్ పక్కన గల కోట్లు విలువ చేసే ప్రభుత్వ స్థలాన్ని కొందరు వ్యక్తులు కబ్జా చేశారు. సర్వే నెంబర్ 6 లోని 1 ఎకరం 3 గుంటల ప్రభుత్వ భూమి ఉంది. ఈ భూమిని ఓ ఇసుక వ్యాపారి స్థానిక నేతల అండతో ఆ భూమిని కబ్జా చేశాడు. కొందరు డాక్యుమెంట్ రైటర్ల సహాయంతో సర్వే నెంబర్‌లను తారుమారు చేసి ఆ ఎకరం భూమిని తన పేరిట రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు. ఇటీవల ఆ భూమిని అతని పేరు నుంచి వేరే వారి పేరుపైకి రిజిస్ట్రేషన్ చేసే క్రమంలో స్థానికులు, ప్రతిపక్ష నాయకులు అడ్డుకున్నారు. దీనిపై రెవెన్యూ, మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేశారు. దీంతో అధికారులు సర్వే నిర్వహించి ఆ 1 ఎకరం 3 గుంటలు ప్రభుత్వ స్థలమేనని నిర్ధారించి సదరు కబ్జాదారుడిపై ఉన్న రిజిస్ట్రేషన్‌లను రద్దు చేశారు. ఆ స్థలాన్ని స్వాధీనం చేసుకోవాలని రెవెన్యూ అధికారులు మున్సిపల్ అధికారులకు ఆదేశించారు. కానీ ఇప్పటి వరకు ఆ విలువైన భూమిని మున్సిపల్ అధికారులు స్వాధీనం చేసుకోలేక పోయారు. ఇప్పటికీ కబ్జాదారుడే ఆ భూమిలో వ్యాపారాలు కొనసాగిస్తున్నాడు. ఇలా కామారెడ్డి పట్టణంలో కోట్లు విలువ చేసే ప్రభుత్వ, అసైన్‌మెంట్ భూములు కబ్జాకు గురవుతున్నాయి.

నకిలీ ధ్రువపత్రాలతో ప్రైవేట్ స్థలాలు కబ్జా

కామారెడ్డి జిల్లా కేంద్రంగా ఏర్పడడంతో పట్టణం రోజురోజుకూ విస్తరిస్తూ వస్తోంది. శివారు ప్రాంతాల్లో కొత్తకాలనీలు వెలుస్తున్నాయి. ఎన్నో సంవత్సరాల నుంచి ప్లాట్లుగా మారి ఖాళీ స్థలాలుగా ఉన్నాయి. అయితే భూముల ధరలు పెరిగిపోతున్నాయి. గజం భూమి రూ.10 వేలకు తక్కువ దొరకడం లేదు. కొందరు కబ్జాదారులు ప్రభుత్వ అసైన్‌మెంట్ భూములపైనే కాకుండా ప్రైవేట్ స్థలాలపై సైతం కన్నేస్తున్నారు. ఏళ్ల తరబడి ప్రైవేట్ స్థలాలు ఖాళీగా ఉంటే చాలు వాటిపై పాగ వేసేందుకు పన్నాగాలు పన్నుతున్నారు. ఇందుకే కొందరు భూ కబ్జాదారులు నేతల సహకారంతో ప్రత్యేక టీంలను ఏర్పాటు చేసి ఆ ఖాళీ స్థలం ఎవరిది? ఆ వ్యక్తుల బ్యాక్ గ్రౌండ్ ఏంటని తెలుసుకుంటున్నారు. ఎవరైన అమాయకంగా ఉంటే చాలు వారి ఖాళీ స్థలాన్ని కబ్జా చేస్తున్నారు. సర్వే నెంబర్‌లను తారుమారు చేసి అక్రమార్గంలో రిజిస్ట్రేషన్‌లు చేసి అమ్మివేయడమే కాకుండా ఇరువర్గాల మధ్య గొడవలు పెట్టి చివరకు వారే పంచాయితీని సృష్టించి సెటిల్‌మెంట్‌లు చేస్తున్నారు. కామారెడ్డిలోని అశోక్‌నగర్ కాలనీలో 200 గజాల స్థలాన్ని ఓ భూ కబ్జాదారుడు నకిలీ పత్రాలను సృష్టించి కబ్జా చేయడంతో అతడిపై ఫిర్యాదు వెళ్లగా పోలీసులు కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు. నరాల జీవన్‌రెడ్డికి అశోక్‌నగర్‌లో 200 గజాల ప్లాట్ ఉంది. జీవన్‌రెడ్డి చనిపోయినట్లు నకిలీ మరణధ్రువ పత్రం సృష్టించి ఆయన కూతురు స్థానంలో మరో అమ్మాయిని చూపించి నిజామాబాద్‌కు చెందిన అబ్దుల్ మోసి మరికొందరితో కలిసి కామారెడ్డి రిజిస్ట్రేషన్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ చేయించుకున్నాడు. అదేవిధంగా గాంధీనగర్‌లో రాజయ్య అనే వ్యక్తికి చెందిన 200 గజాల ప్లాట్‌ను వీక్లి మార్కెట్‌లో ఉండే మారం శ్రీనివాస్ కబ్జా చేసి విక్రయించాడు. రాజయ్య మృతి చెందడంతో అతని డెత్ సర్టిఫికెట్ సంపాదించి మృతుడి కుమారుడు మహేందర్ పేరు మీద తప్పుడు మార్గంలో సేల్ డీడ్ చేశారు. ఈ విషయాన్ని గమనించిన మహేందర్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో శ్రీనివాస్, గంగాధర్‌లపై పోలీసులు కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు. ఇవేకాకుండా ఏళ్ల తరబడి ఖాళీగా ఉన్న భూముల్లో కోకాలను వేసి వాటికి కరెంట్ కనెక్షన్ తీసుకుని వాటితో కొందరు డ్యాకుమెంట్ రైటర్లతో నకిలీ రిజిస్ట్రేషన్ పత్రాలు సృష్టించుకొని ఆ స్థలాలను ఇతరులకు అమ్ముతున్న సంఘటనలు అనేకం ఉన్నాయి.

భూ కబ్జాల్లో కొందరు స్థానిక నేతలు

ఖాళీ స్థలం కనిపిస్తే చాలు రియల్ వ్యాపారం చేస్తున్న కొందరు తాజా, మాజీ ప్రజా ప్రతినిధులు, బిల్డర్‌లు, నాయకులు భూ కబ్జాలు చేస్తున్నారు. ప్రైవేట్, ప్రభుత్వ స్థలం, రోడ్డు అని తేడా లేకుండా కబ్జాలు చేస్తూ ప్లాట్లుగా మార్చి అమాయక ప్రజలకు అంటగట్టే ప్రయత్నాలు చేస్తున్నారు. స్థలం ఒకరి పేరు మీద ఉంటే దొంగ డాక్యుమెంట్లను కొందరు డాక్యుమెంట్ రైటర్లతో సృష్టించి డబుల్ రిజిస్ట్రేషన్‌లు చేయిస్తున్నారనే వాదనలు వినిపిస్తున్నాయి. పాత, కొత్త పట్టణాల్లో వార్డు మెంబర్‌లుగా గెలిచిన కొందరు నాయకులు తమ వార్డుల్లో ఖాళీ స్థలం ఎన్ని రోజుల నుంచి ఖాళీగా ఉంటుంది. దాని భూ యజమాని ఎవరు? ప్రభుత్వ భూమా అని తమకు పరిచయాలు ఉన్న అధికారులు, సిబ్బందితో ఎంక్వైరీలు చేయించి ఎలాంటి ఇబ్బంది లేదనుకుంటే తమ అనుచరుల లేదంటే ఓ వర్గంకు చెందిన వారితో కబ్జాలు చేయిస్తూ అమ్మకాలు జరుపుతున్నారు. స్థలంపై ఏదైన వివాదం వస్తే పెద్ద నాయకులు కలుగజేసుకుని సెటిల్‌మెంట్ చేస్తూ భూ యజమానికి ఇచ్చింది తీసుకోవాలని లేదంటే ఉన్న భూమి కూడా రాదని బెదిరింపులకు పాల్పడుతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.



జలాశయాల్లో పెరుగుతున్న నీటి నిల్వలు

- చిగురిస్తున్న జిల్లా రైతుల ఆశలు
- పొంగి పొర్లుతున్న నల్లవాగు మత్తడి
- కళ్యాణి ప్రాజెక్టు గేట్ల ద్వారా కొనసాగుతున్న నీటి విడుదల
- మంజీరా నదిలోకి నీరు
- నిజాంసాగర్‌లోకి స్వల్పంగా ఇన్‌ఫ్లో

నిజాంసాగర్, ఆగస్టు 2: ఇటీవల ఎడతెరిపి లేకుండా ముసురు వర్షానికి జలాశయాల్లోకి నీరు వచ్చి చేరుతోంది. నిజాంసాగర్ నాన్ కమాండ్ ఏరియాలోని నల్లవాగు మత్తడి పొంగి పొర్లుతోంది. మంజీరా నదిపై నిర్మించిన కళ్యాణీ ప్రాజెక్టు నిండగా, నీటి పారుదల శాఖాధికారులు గేట్ల ద్వారా నీటి విడుదల చేస్తున్నారు. ఉభయ జిల్లాల్లోని నిజాంసాగర్ ప్రాజెక్టులోకి 830 క్యూసెక్కుల వరద నీరు వచ్చి చేరుతోంది. దీంతో నిజాంసాగర్‌లో క్రమేపి నీటి నిల్వలు పెరుగుతున్నాయి. 1405 అడుగులకుగాను 1388.12 అడుగుల నీటి సామర్థ్యానికి చేరుకుంది. 3.737 టీఎంసీల నీరు నిల్వ ఉంది. నల్లవాగు మత్తడి పొంగి పొర్లడంతో నాన్ కమాండ్ ఏరియాలోని 400 ఎకరాల భూమికి వర్షాకాలంలో ఢోకా లేదు. వర్షాకాలం ప్రారంభమై నెల పక్షం రోజులు గడుస్తున్నా భారీ వర్షాలు లేకపోవడంతో నిజాంసాగర్‌లోనికి అడుగంటిన స్థాయిలో నీరు ఉండటం గమనార్హం. సింగీతం రిజర్వాయర్‌లో నీటి నిల్వలు పెరుగుతుండటంతో సింగీతం ఆయకట్టు కింద ఉన్న 600 ఎకరాలకు సాగునీరు అందనుంది. కౌలాస్, నిజాంసాగర్, కళ్యాణి, సింగీతంలలో నీటి నిల్వలు పెరుగుతుండటంతో రైతుల ఆశలు చిగురిస్తున్నాయి. వర్షాలు కురుస్తున్నప్పటికీ భారీ వర్షాలు లేకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ప్రాజెక్టు ఆయకట్టు కింద లక్షా 15 వేల ఎకరాలకు సాగునీరు అందించేందుకు అధికారులు ప్రణాళికలు సిద్ధం చేశారు. ముందుగానే వరి నాట్లు పూర్తి చేసుకున్న రైతులు వర్షాల కోసం ఎదురు చూస్తున్నారు. పూర్తిస్థాయిలో నీరు చేరితే ఆయకట్టు కింద పంటలు గట్టెక్కనున్నాయి.



నిజాంసాగర్ ప్రాజెక్టు



కళ్యాణి ప్రాజెక్టు గేట్ల ద్వారా కొనసాగుతున్న నీరు

చెస్ బాక్సింగ్‌లో జిల్లా ఆటగాళ్లకు పతకాలు



పతకాలతో కామారెడ్డి జిల్లా క్రీడాకారులు

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి క్రీడాప్రతినిధి): అంతర్జాతీయ చెస్ బాక్సింగ్ చాంపియన్‌షిప్‌లో జిల్లా క్రీడాకారులు 10 పతకాలు సాధించారు. శుక్రవారం హైదరాబాద్‌లోని సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో జరిగిన సమావేశంలో కోచ్ ప్రతిభ మాట్లాడుతూ ప్రభుత్వం చెస్ బాక్సింగ్‌ను ప్రోత్సహించాలని కోరారు. కోల్‌కతాలో గత నెల 26 నుంచి 31 తేదీ వరకు జరిగిన ఈ పోటీల్లో సబ్ జూనియర్ విభాగంలో బాన్సువాడకు చెందిన మాస్టర్ పోచారం రుషాంక్ రెడ్డి రెండు స్వర్ణాలు, పిట్లంకు చెందిన విజయ్ రాఘవేంద్ర రావు సీనియర్ కేటగిరీలో రెండు పసిడి పతకాలు, సీనియర్ మహిళల విభాగంలో టి.ప్రతిభ ఐదు స్వర్ణాలు, ఒక రజత పతకం సాధించారని ఆమె తెలిపారు. ఈ పోటీల్లో జపాన్, రష్యా, కెనడాతో పాటు వివిధ దేశాలకు చెందిన 250 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. కాగా ఈ చెస్ బాక్సింగ్‌లో ఆటగాళ్లు చెస్, బాక్సింగ్ రెండు క్రీడాంశాల్లోనూ తలపడాల్సివుంటుంది. బాక్సింగ్ జరిగే రింగ్‌లోనే చెస్ టేబుల్ వేసి ఆడిస్తారు.

పండుగలా.. స్వచ్ఛదనం - పచ్చదనం

- ఈ నెల 5 నుంచి 9 వరకు కార్యక్రమం
- కార్యక్రమ విజయవంతానికి ప్రత్యేక ఏర్పాట్లు
- గ్రామాలను పరిశుభ్రంగా ఉంచడమే కార్యక్రమ లక్ష్యం

భిక్కనూరు, ఆగస్టు 2: గ్రామాలన్నీ శుభ్రంగా, పచ్చగా, ఆరోగ్యంగా ఉండేలా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టనున్న స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమాన్ని గ్రామ గ్రామాన పండుగలా నిర్వహించేలా జిల్లా అధికారులు ప్రత్యేక కార్యాచరణ రూపొందించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ, వైద్య, ఆరోగ్యశాఖ, రెవెన్యూ, ఇలా అన్ని శాఖల అధికారులు, సిబ్బందితో పాటుగా అన్ని గ్రామాల ప్రజలు ముఖ్యంగా యువతను భాగస్వాములు చేయడంతో పాటుగా, కార్యక్రమ నిర్వహణకు అన్ని శాఖల అధికారులు సిబ్బందితో జిల్లా గ్రామ స్థాయిలో, మున్సిపల్‌లో ప్రత్యేకంగా టీంలను ఏర్పాటు చేశారు. ఈ స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా పట్టణాలు, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా గ్రామాల్లో పారిశుధ్య పనులు చేపట్టడం, శ్రమదానం, వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి ప్రజలకు వైద్య సేవలు అందించడం, వీధి కుక్కలకు కుటుంబ నియంత్రణ శస్త్రచికిత్సలు చేయించడం, మంచినీటి ట్యాంకులు శుభ్రం చేయడంతో పాటు తదితర కార్యక్రమాలు చేపట్టనున్నారు. ప్రతిరోజూ చేపట్టిన కార్యక్రమ వివరాలను జిల్లా కలెక్టర్‌కు ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్‌లు పంపించడంతో పాటుగా స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమానికి ముందు, తర్వాత వచ్చిన మార్పుపై డాక్యుమెంట్ తయారు చేయనున్నారు.

అవగాహన ర్యాలీలు, విద్యార్థులకు వ్యాస రచన పోటీలు

గ్రామాల్లో స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమ నిర్వహణ, ప్రాధాన్యతను తెలియజేసేలా మొదటిరోజు ఈ నెల 5న గ్రామాల్లో, పట్టణాల్లో ప్రజలు, మహిళా సంఘాల సభ్యులు, యువకులు, ప్రముఖులతో అవగాహన కార్యక్రమాలను నిర్వహించడంతో పాటుగా గ్రామాల్లో, పట్టణాల్లో అవగాహన ర్యాలీలు నిర్వహించనున్నారు. గ్రామ, మున్సిపల్ స్థాయిలో ప్రతీ ఇంటి నుంచి వ్యర్థాలను సేకరించి వాటితో కంపోస్టు ఎరువు తయారీకి కంపోస్టు షెడ్డులకు తరలించనున్నారు. పారిశుధ్యం, సీజనల్ వ్యాధులు, మొక్కల పెంపకంపై పాఠశాలలు, కళాశాలల్లో వ్యాసరచన పోటీలు, ఉపన్యాస పోటీలు నిర్వహిస్తారు. ప్రభుత్వ కార్యాలయాలతో పాటుగా ఆవరణలు శుభ్రం చేయడం, మరుగుదొడ్లు లేని గృహాలను గుర్తించి మంజూరు చేస్తారు.

మంచి నీటి ట్యాంకుల శుభ్రత, మంచి నీటి పరీక్షలు

తాగునీటి ట్యాంకులను, కుండీలను శుభ్రపరిచేలా రెండవ రోజు ఈ నెల 6న ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టనున్నారు. క్లోరినేషన్ కిట్లను అందుబాటులో ఉంచడంతో పాటుగా మంచినీటి పరీక్షలు నిర్వహించనున్నారు. ఇంకుడు గుంతలు లేని ఇళ్లను గుర్తించి వారిని ఇంకుడు గుంతలు నిర్మించుకునేలా అవగాహన కల్పించడం, తాగునీటి చెరువులు, కుంటలు కలుషితం కాకుండా చేపట్టాల్సిన చర్యలపై ఆయా గ్రామాల ప్రజలకు అవగాహన కార్యక్రమాలు చేపట్టనున్నారు.

మురుగు కాలువల్లో నీరు నిల్వ ఉండకుండా చర్యలు

దోమలు వ్యాపించకుండా ఉండటానికి మురుగువాసన రాకుండా ఉండటానికి కార్యక్రమంలో భాగంగా మూడవ రోజు ఈ నెల 7న మురికి కాలువల పూడికతీత పనులు, వర్షపు, మురుగునీరు నిల్వ ఉండకుండా డ్రైనేజీల్లోకి మళ్లించడం, రోడ్లపై గుంతలను పూడ్చి రోలింగ్ చేయనున్నారు. మురికి కాలువలు ఎల్లప్పుడు శుభ్రంగా ఉండేలా ప్రజలుకు అవగాహన కార్యక్రమాలను చేపట్టనున్నారు.

గ్రామాల్లో జ్వర సర్వే, వీధి కుక్కలకు కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్సలు

గ్రామాల్లో ఇటీవల కుక్క కాట్లు పెరిగిన నేపథ్యంలో వీధి కుక్కలకు స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమంలో భాగంగా నాలుగవ రోజు ఈ నెల 8న ప్రత్యేక కార్యక్రమాన్ని చేపట్టనున్నారు. గ్రామాలు, పట్టణాల్లో జ్వర సర్వే, సీజనల్ వ్యాధులు డెంగ్యూ, మలేరియా. డయేరియా, చికెన్‌గున్యా వంటి వ్యాధులు ప్రబలకుండా ప్రజలకు అవగాహన కార్యక్రమాలు, ప్రజలు జర్వంతో బాధపడుతున్న గ్రామాల్లో ప్రత్యేకంగా వైద్య శిబిరాల ఏర్పాటు, నీరు నిల్వ ఉండే ప్రాంతాలను గ్రామాల్లో, పట్టణాల్లో గుర్తించి ఆయిల్ బాల్స్ వేయడం, గంబూషియా చేపలు వేయడం, యానిమల్ బర్త్ కంట్రోల్ సెంటర్‌ను వినియోగంలోకి తెచ్చి కుక్కలకు కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్సలు చేయనున్నారు. ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టనున్నారు.

పెద్దఎత్తున మొక్కలు నాటడం, శిథిలావస్థకు చేరిన ఇళ్లను తొలగించడం

స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా చివరి రోజు ఈ నెల 9న శుక్రవారం డ్రై డే కార్యక్రమ నిర్వహణ, శిథిలావస్థకు చేరిన ఇళ్లను గుర్తించి తొలగిస్తారు. కాగా ఈ కార్యక్రమంలోని ఐదు రోజుల్లో ఏ రోజైనా సరే వన మహోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించి రోడ్లకు ఇరువైపుల, అవెన్యూ ప్లాంటేషన్, కమ్యూనిటీ ప్లాంటేషన్ చేయనున్నారు. జిల్లాలోని ప్రతీ గ్రామంలో ప్రతీ ఇంటికి ఆరు మొక్కలను పంపిణీ చేసి వాటిని నాటి సంరక్షించేలా చర్యలు తీసుకోనున్నారు.

మహాలక్ష్మి పథకంతో ఆర్టీసీకి పెరిగిన ఆదాయం



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఆర్టీసీ రీజినల్ మేనేజర్ జాన్‌రెడ్డి

● నిజామాబాద్ ఆర్టీసీ రీజినల్ మేనేజర్ జాన్‌రెడ్డి

సుభాష్‌నగర్, ఆగస్టు 2: మహాలక్ష్మి పథకంతో ఆర్టీసీకి ఆదాయం పెరిగిందని, జూలై చివరి నాటికి ఆర్టీసీ బస్సుల్లో సుమారు 3కోట్ల 82లక్షల మంది మహిళలు ఉచిత ప్రయాణాన్ని ఉపయోగించుకున్నారని నిజామాబాద్ ఆర్టీసీ రీజినల్ మేనేజర్ జాన్‌రెడ్డి తెలిపారు. జిల్లా కేంద్రంలోని ఆర్ఎం కార్యాలయ ఆవరణలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఈ పథకం డిసెంబరు 9 నుంచి అమలు చేశామని, ఇప్పటి వరకు రీజియన్ వ్యాప్తంగా 143.కోట్ల56లక్షల ఆదాయం వచ్చిందన్నారు. ప్రతి రోజూ సగటున 1.66లక్షల మంది మహిళలు ఉచిత ప్రయాణ సదుపాయాన్ని ఉపయోగించుకున్నారన్నారు. ఉచిత ప్రయాణం పథకం అమలు కాక ముందు బస్సుల్లో కేవలం 68 శాతం మాత్రమే ఉన్నా ఆక్యుపెన్సీ ప్రస్తుతం 92శాతానికి దాటిందన్నారు. పథకం ప్రారంభంలో బస్సుల కొరత జాతరల సమయం కావడంతో మహిళా ప్రయాణికులతో బస్సులు కిక్కిరిపోయేవన్నారు. ప్రస్తుతం కొత్త బస్సుల సంఖ్య పెరగడంతో గతంలో కంటే రద్దీ తగ్గిందన్నారు. మహిళలతో పాటు బాలికలు, విద్యార్థులు, ట్రాన్స్‌జెండర్లు ఉచితంగా ప్రయాణించవచ్చన్నారు. అంతేకాకుండా అరుణచలంకు ప్రత్యేక బస్సును కల్పించామన్నారు. తిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామి ప్రత్యేక దర్శన టికెట్‌లను టీఎస్ ఆర్టీసీతో పాటు 300 రూపాయలకే బుక్ చేసుకునే అవకాశం కల్పించడం జరిగిందన్నారు. ఆర్టీసీ బస్సుల్లో డిజిటల్ చెల్లింపులతో ప్రయాణ సదుపాయం కల్పిస్తున్నట్లు తెలిపారు. నిజామాబాద్ నుంచి తిరుపతి గరుడప్లస్, బోధన్ నుంచి నెల్లూర్ బస్సులతో పాటు అన్ని అంతర్రాష్ట్ర ఏసీ బస్సులను డిజిటల్ చెల్లింపులు ప్రారంభించామన్నారు. డీలక్స్ సర్వీస్‌ల్లో ప్రయాణించే మహిళా ప్రయాణికుల కోసం గిఫ్ట్ స్కీమ్ ఏర్పాటు చేశామని, 15 రోజులకోసారి మహిళలకు లక్కీడ్రా ద్వారా ఎంపిక చేసుకుని బహుమతులు అందజేస్తున్నామని తెలిపారు. రిజర్వేషన్ అప్‌అండ్ డౌన్ టికెట్ తీసుకున్న వారికి 10శాతం రాయితీ కల్పిస్తున్నట్లు ఆయన తెలిపారు. దూర ప్రాంతాలకు సైతం ప్రత్యేక బస్సులను నడుపుతున్నామన్నారు. శుభకార్యాలయ కోసం అద్దెకు ఆర్టీసీ బస్సులను ఇస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో డిప్యూటీ ఆర్ఎంలు శంకర్, సరస్వతి, డీఎం.ఆనంద్, తదితరులు పాల్గొన్నారు.


ఈనెల 9న బ్రహ్మాండమైన విడుదల



లక్ష్మీకళ సినీప్లెక్స్ ఎ/సి - మూసాపేట్

SRI LAKSHMI PICTURES RELEASE 9885291789

SUPER HIT నేడే చూడండి



శాంతి 70ఎంఎం - నారాయణగూడ 11.00,6.00

ALL TIME CLASSIC MOVIE

ADVANCE BOOKINGS OPENS TODAY



సుదర్శన్ 35ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్

Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

A VERY RELEVANT LOVE STORY IN TODAYS TIMES



సుదర్శన్ 35ఎంఎం - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00am

Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

శాంతి 70ఎంఎం - నారాయణగూడ 2.00,9.00

SUCHIN CINEMAS THRO NTR CINEMAS 9030161717

EXCELLENT FILM BEAUTIFUL AND MEANINGFUL STORY MUST WATCH



మహాలక్ష్మి 70ఎంఎం - కొత్తపేట 2.30,9.45


MYTHRI MOVIE DISTRIBUTORS LLP

super hit నేడే చూడండి



సప్తగిరి 70 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్

SUPER HIT నేడే చూడండి



PVR INOX PICTURES RELEASE: 9963883444

విజయవంతమైన 2వ వారం



సుదర్శన్ 35 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 2.30,6.00,9.15

Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

అర్జున్ 70ఎంఎం - కూకట్‌పల్లి 11.30,2.30,6.30,9.30

మైత్రి 70ఎంఎం - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15

GLOBAL CINEMAS RELEASE

COMMERCIAL FAMILY HIT



దేవి 70 - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్ 11.00,2.00,6.00,9.00

ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

లక్ష్మీకళ సినీప్లెక్స్ - మూసాపేట్ 11.30,2.30

మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 11.15,6.15

శ్రీలక్ష్మి క.మం - అల్వాల్ 11.30,2.30,6.30,9.30

సాయిపూజ థియేటర్ - సూరారం 11.00,2.00,6.00,9.00

శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట్ 11.00,2.00,6.00,9.00

తాళ్లూరి 70ఎంఎం - ఇసిఐఎల్ 11.00,2.00,6.00,9.00

ఆరాధన 70ఎంఎం - తార్నాక 11.00,2.00,6.00,9.00

శ్రీప్రేమ 70ఎంఎం - తుక్కుగూడ 11.00,2.00,6.00,9.00

ప్రేక్షకుల కోరిక మీద ఈరోజు నుండి

SURAKSH ENTERTAINMENT MEDIA 9133164555

BLOCKBUSTER నేడే చూడండి



సంధ్య 35 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ -11.00, 2.00, 6.00, 9.00

MYTHRI MOVIE DISTRIBUTORS LLP

అవయవదానంలో భాగస్వాములు కావాలి

● బోధన్ మున్సిపల్ చైర్‌పర్సన్ తూము పద్మశరత్‌రెడ్డి

బోధన్‌రూరల్, ఆగస్టు2: అవయవదానంలో ప్రజలు అవగాహన పెంచుకుని ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని బోధన్ మున్సిపల్ చైర్‌పర్సన్ తూము పద్మశరత్‌రెడ్డి అన్నారు. శుక్రవారం బోధన్‌లో తెలంగాణ శరీక అవయవ దాతల సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తా నుండి విద్యావికాస్ కళాశాల వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ తూము పద్మ శరత్ రెడ్డి మాట్లాడుతూ మరణించిన-జీవించండి అనే నినాదంతో అవయవ దాతల సంఘం ముందుకు రావడం అభినందనీయమన్నారు. అవయవదాన ప్రాధాన్యతను ప్రజలకు వివరించారు. ఆకస్మాత్తుగా మరణించిన్లయితే వారి అవయవాలను దానం చేస్తే మరొకరికి అవయవాలు ఉపయోగపడతాయన్నారు. గత 10సంవత్సరాలుగా కాట్రగడ్డ భారతి ఆధ్వర్యంలో అవయవదానంపైన సంఘం చేస్తున్న కృషిని కొనియాడారు.కార్యక్రమంలో విద్యావికాస్ కళాశాల ప్రిన్సిపాల్ వై.శ్రీనివాస్, ఐఆర్ చక్రవర్తి, 9 రీజినల్ చైర్మన్ పల్లెంపాటి శ్రీధర్, శ్యామ్‌సుందర్ పహాడే, మంజుల, వాణి, శ్రీలక్ష్మి, వాణి, వివిధ లయన్స్‌క్లబ్‌ల ప్రతినిధులు, సభ్యులు పాల్గొన్నారు.

రాజధానికి తరలిన బోధన్ ఉపాధ్యాయులు

బోధన్‌రూరల్,ఆగస్టు2: సీఎంతో సమావేశానికి శుక్రవారం బోధన్ నుంచి ప్రభుత్వ ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో తరలివెళ్లారు. 250మందికి పైగా ఉపాధ్యాయులు ప్రత్యేక బస్సులో హైదరాబాద్‌కు తరలివెళ్లినట్లు పీఆర్‌టీయూ డివిజన్ అధ్యక్షులు ఎంబెల్లి శంకర్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బోధన్ నుండి సుమారు 250మంది ప్రభుత్వ ఉపాధ్యాయులు పదోన్నతులు పొందారని శుక్రవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏర్పాటు చేసిన సమావేశానికి అధిక సంఖ్యలో తరలివెళ్లామన్నారు. కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి నాగనాథ్, పీఆర్‌టీయూ నాయకులు ఉన్నారు.

బిడ్డకు తల్లిపాలే అమృతం

● తల్లిపాల వారోత్సవాల్లో ఐసీడీఎస్ సూపర్ వైజర్ శ్రీలత



చిక్కడ్‌పల్లిలో తల్లిపాల వారోత్సవాలను నిర్వహిస్తున్న దృశ్యం



సుద్దులంలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహిస్తున్న అంగన్‌వాడీలు

రుద్రూరు, ఆగస్టు 2: నవజాత శిశువుకు తల్లిపాలే అమృతమని ఐసీడీఎస్ సూపర్ వైజర్ శ్రీలత అన్నారు. శుక్రవారం తల్లిపాల వారోత్సవాలలో భాగంగా రుద్రూరు మండల కేంద్రంతోపాటు చిక్కడ్‌పల్లి, రాయకూర్‌లతోపాటు పలు గ్రామాల్లోని అంగన్‌వాడీ కేంద్రాలలో రెండోరోజు తల్లులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. పలు అంగన్‌వాడీ కేంద్రాలలో చిన్నారులకు అన్నప్రాసన, శ్రీమంతలు కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసీడీఎస్ సూపర్‌వైజర్ మాట్లాడుతూ తల్లిపాలలో వివిధ రకాల పోషకాలు ఉంటాయని, అవి శిశువు పెరుగుదలకు ఉపకరిస్తాయని, అనారోగ్య సమస్యలు రాకుండా ఉంటుందన్నారు. ప్రతీ తల్లి తమ శిశువులకు తల్లిపాలు ఇవ్వాలని కోరారు. కార్యక్రమాలలో పలు గ్రామాలకు చెందిన అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు, చిన్నారుల తల్లిదండ్రులు. బాలింతలు, గర్భిణీలు తదితరులు పాల్గొన్నారు.

డిచ్‌పల్లి: డిచ్‌పల్లి మండలం సుద్దులం గ్రామంలో తల్లిపాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ సిబ్బంది, ఆరోగ్య సిబ్బంది గర్భిణీలకు, బాలింతలకు తల్లిపాలతో కలిగే లాభాలను వివరించారు. పుట్టినబిడ్డ నుంచి ఆరు నెలల వరకు తల్లిపాలు తప్పకుండా ఇవ్వాలని అన్నారు. కార్యక్రమంలో ఎఎన్‌ఎంలు, ఆశవర్కర్‌లు, అంగన్‌వాడి సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం తల్లిపాల గురించి అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఏసీడీపీవో జ్యోతి మాట్లాడుతూ తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా పిల్లలకు తల్లిపాలు వారి ఎదుగుదల గురించి ఆమె వివరించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ నళిని, అంగన్‌వాడి టీచర్‌లు రాజ్యలక్ష్మీ, నాగరాజేశ్వరి, సరిత, రజిని, ఆయాలు పాల్గొన్నారు.

బోధన్‌రూరల్: పుట్టిన బిడ్డకు తల్లిపాలు ఎంతో శ్రేయస్కారమని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ గంగావేణి అన్నారు. శుక్రవారం తల్లిపాల వారోత్సవాల సందర్భంగా ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రుల్లో కాన్పులు అయిన మహిళలకు తల్లిపాల గురించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్‌లు ఆసియా, గోపిలక్ష్మి, గంగావేణి, సౌజన్య, టీచర్లు పాల్గొన్నారు.

కోటగిరి: తల్లిపాలే బిడ్డకు ఎంతో శ్రేయస్కారమని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సుమలత పేర్కొన్నారు. పొతంగల్ మండల కేంద్రంలోని ఆరోగ్య ఉప కేంద్రంలో శుక్రవారం తల్లిపాల వారోత్సవాలలో భాగంగా తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ మణి, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

'అన్నిరంగాల్లో సమాన వాటా కోసం బీసీలు ఉద్యమించాలి'

పెద్దబజార్, ఆగస్టు 2: మాదిగ దండోర ఉద్యమ అనుభవాల స్ఫూర్తితో బీసీ కులాల ప్రజలు అన్నిరంగాల్లో సమాన వాటా కోసం ఉద్యమించాలని బహుజన లెఫ్ట్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దండి వెంకట్ పిలుపునిచ్చారు. శుక్రవారం నగరంలోని సుభాష్‌నగర్‌లో గల బీఎల్‌ఎఫ్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత 30 ఏళ్లుగా ఎస్సీ వర్గీకరణ కోసం మాదిగ సోదరులు, మందకృష్ణమాదిగ చేసిన పోరాటాలకు సుప్రీంకోర్టుతో ఎస్సీ వర్గీకరణ ద్వారా మాదిగ ఉపకులాలకు భవిష్యత్తులో ఉద్యోగ ఉపాధి రాజకీయ రంగంలో సామాజిక న్యాయం జరుగుతుందని తెలిపారు. ఎస్టీ తెగలైన ఆదివాసి న్యాకపోడ్, ఎరుకల, లంబాడ తెగలకు రాజ్యాంగం కల్పించిన సామాజిక న్యాయం కలుగుతుందని వెల్లడించారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ఆధిపత్యఆర్థిక విధానాలతో ప్రభుత్వరంగంలో ఉద్యోగఉపాధి రంగాల్లో అవకాశాలు తగ్గిపోతున్నాయన్నారు. కార్యక్రమంలో బిఎల్ఎఫ్ జిల్లాఅధ్యక్షురాలు సబ్బనిలత, మధు, సాయి, ఉన్నారు.

పొతంగల్‌లో ఇసుక వేలం

కోటగిరి,ఆగస్టు2: పొతంగల్ తహసీల్దార్ కార్యాలయంలో శుక్రవారం ఇటీవల సీజ్‌చేసిన ఇసుక డంప్‌కు వేలం నిర్వహించారు. ఆర్ఐ సాయిలు ఆధ్వర్యంలో వేలంపాట కొనసాగింది. వేలంపాటలో ముగ్గురు వ్యక్తులు పాల్గొనగా రూ.6500లకు యాదులు అనే వ్యక్తి ఇసుకను దక్కించుకున్నట్లు ఆర్ఐ సాయిలు తెలిపారు.

చెరువులో పడి వ్యక్తి మృతి

కోటగిరి, ఆగస్టు2: పొతంగల్ మండలంలోని దోమలెడ్గి గ్రామానికి చెందిన సుదర్శన్(31) చెరువులో పడి మృతి చెందినట్లు ఎస్సై సందీప్ తెలిపారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. సుదర్శన్‌కు రెండేళ్ల క్రితం వివాహం కాగా, కుటుంబ కలహాలతో భార్యభర్తలు విడిగా ఉంటున్నారు. సుదర్శన్ గురువారం ఉదయం పొలానికి వెళ్లి తిరిగిరాలేదు. శుక్రవారం ఉదయం చెరువులో మృతదేహం ఉండడంతో స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహన్ని వెలికి తీసి పోస్టుమార్టం నిమిత్తం బోధన్ ఏరియా ఆసుపత్రికి తరలించారు. కుటుంబ సభ్యులు ఫిర్యాదు మేరకు దర్యాప్తుచేస్తున్నట్లు తెలిపారు.

మహిళల భాగస్వామ్యంతోనే గ్రామాల అభివృద్ధి

● ఎంపీడీవో రాజా శ్రీనివాస్



మహాసభలో మాట్లాడుతున్న ఎంపీడీవో

కమ్మర్‌పల్లి, ఆగస్టు 2: మహిళల భాగస్వామ్యం ఉన్నప్పుడే గ్రామాలు అభివృద్ధి పథంలో పయనిస్తాయని ఎంపీడీవో రాజా శ్రీనివాస్ అన్నారు. కమ్మర్‌పల్లి మండల మహిళా సమాఖ్య వార్షికమహాసభ శుక్రవారం రైతు వేదికలో నిర్వహించగా ముఖ్యఅతిథులుగా ఎంపీడీవో రాజాశ్రీనివాస్, తహసీల్దార్ అంజనేయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వాలు మహిళ సాధికారత నిమిత్తం అందజేస్తున్న పథకాలు రుణాలు సక్రమంగా అర్హులైన మహిళా సంఘాల సభ్యులకు చేరాలన్న ప్రభుత్వ పథకాలు అందలన్నా మహిళా సమాఖ్య సంఘాల భాగస్వామ్య ఉన్నప్పుడే సాధ్యమవుతుందన్నారు. ప్రతీఒక్కరు బాధ్యయుతంగా తమవంతు కర్తవ్యాలను నిర్వర్తించాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంఘాల అభివృద్ధికి అధిక ప్రాధాన్య కల్పిస్తోందని అన్నారు. మహిళశక్తి ద్వార నూ తన వ్యాపారాలు చేసుకునే నిమిత్తం రుణాలనుఅందించడం, ఉన్నవ్యాపారాల అభివృద్ధికి, అన్ని రకాల ఆదాయ వృద్ధి కార్యక్రమాల కు ప్రభుత్వం తగువిధమూన చేయుతనందిస్తున్నదన్నారు. కార్యక్రమంలో మండల సమాఖ్య అధ్యక్షురాలు రోజరాణి, సీసీలు రవికుమార్, నవీన్, భాగ్యలక్ష్మీ, పీర్య, అలేఖ్య, అనసూయ, ధన లక్ష్మీ, మండలంలోని 14 గ్రామాల గ్రామ సంఘాల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



వీడియో కాన్ఫరెన్సులో మాట్లాడుతున్న కలెక్టర్

స్వచ్ఛదనం, పచ్చదనం నిర్వహణలో నిర్లక్ష్యానికి తావిస్తే కఠిన చర్యలు

● కలెక్టర్ రాజీవ్‌గాంధీహన్మంతు

నిజామాబాద్ అర్బన్, ఆగస్టు2: ఆగస్టు 5నుంచి9 వరకు కొనసాగనున్న స్వచ్ఛదనం, పచ్చదనం కార్యక్రమం నిర్వహణలో నిర్లక్ష్యానికి తావిస్తే బాధ్యులపై కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ రాజీవ్‌గాంధీహన్మంతు హెచ్చరించారు. అయాశాఖల అధికారులు క్షేత్రస్థాయి సిబ్బంది అందరూ పరస్పర సమన్వయంతో పనిచేస్తూ జిల్లాలో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు. జిల్లాకేంద్రంలోని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం నుంచి శుక్రవారం వీడియోకన్ఫరెన్సు నుంచి కలెక్టర్ అన్ని మండలాల స్పెషల్‌అధికారులు, ఆర్డీవోలు, తహశీల్దార్లు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు, గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారులు, ఏపీఎంలు, పంచాయతీ కార్యదర్శులతో స్వచ్ఛదనం, పచ్చదనం నిర్వహణపై సమీక్ష నిర్వహించారు. 5రోజుల పాటు చేపట్టాల్సిన కార్యక్రమాల గురించి తెలిపారు. గ్రామపంచాయతీ స్పెషల్ ఆఫీసర్లు, కార్యదర్శి ఆశకార్యకర్త, వీవోలతో కమిటీ ఏర్పాటు చేసుకుని నిర్దేశిత కార్యక్రమాలు పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు. అవసరమైతే తప్ప ఎవరూ సెలవులు పెట్టొద్దని ఆదేశాలు జారీచేశారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అంకిత్, నగరపాలక సంస్థ కమీషనర్ మందమకరండ్, జడ్పీసీఈవో ఉషా, డీఆర్‌డివో సాయగౌడ్, డీపీవో చక్రవర్తుల తరుణ్‌కుమార్, డీఐఈవో రవికుమార్, ఎస్సీ కార్పోరేషన్ పీడీ రమేష్, బీసీ సంక్షేమ అధికారి స్రవంతి పాల్గొన్నారు.

● మత్తుపదార్థాల నిరోధానికి కలిసికట్టుగా కృషి చేయాలి

మత్తుపదార్థాలు, మాదకద్రవ్యాలు నిరోధానికి కలిసికట్టుగా కృషి చేయాల్సిన బాధ్యత ప్రతీఒక్కరిపై ఉందని కలెక్టర్ రాజీవ్‌గాంధీహన్మంత్ అన్నారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయాంలో శుక్రవారం కలెక్టర్ అధ్యక్షతన నషాముక్త్‌భారత్ అభియాన్ జిల్లాస్థాయి సమన్వయకమిటీ సమావేశం నిర్వహించారు. పోలీసుకమిషనర్ కల్మేశ్వర్‌సింగనేవార్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి పద్మవతి జిల్లాస్థాయి అధికారులు, కమిటీ ప్రతినిధులు పాల్గొని జిల్లాలో మాదకద్రవ్యాల వినియోగం, రవాణా తదితర అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాజీవ్‌గాంధీహన్మంతు మాట్లాడుతూ మాదకద్రవ్యాల రవాణ వినియోగం పెను సవాల్‌గా మారిందన్నారు. మాదకద్రవ్యాల రవాణా, వినియోగంతో ముడిపడిన కార్యకలాపాలు గమనిస్తే టోల్‌ఫ్రీనంబరు 14446కు కాల్‌చేసి సమాచారం ఇవ్వాలన్నారు. జిల్లా కేంద్రంతోపాటు ఆర్మూర్, బోధన్ పట్టాణాల్లో క్రమం తప్పకుండా అవగాహన సదస్సులు నిర్వహించాలన్నారు. సీపీ కల్మేశ్వర్‌సింగనేవార్ మాట్లాడుతూ జిల్లాలో గంజాయి వినియోగం రవాణాపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరిస్తూ కఠిన చర్యలు తీసుకోవడం వల్ల కొంత వరకు వినియోగం తగ్గిందన్నారు. కార్యక్రమంలో జిల్లా అధికారులు రసూల్‌బి, రవికుమార్, తుకారాంరాథోడ్, విజయ్‌భాస్కర్, ప్రతిమరాజ్‌శైలిబెల్లాల్, మానసిక వైద్య నిపుణులు డాక్టర్ విశాల్, తదితరులు పాల్గొన్నారు.

పోస్టల్ పథకాలను అందరూ ఉపయోగించుకోవాలి

వేల్పూర్, ఆగస్టు2: తపాలాశాఖ ఆధ్వర్యంలో పోస్టల్ పథకాలను ప్రజలందరూ ఉపయోగించుకోవాలని ఆర్మూర్ డివిజన్ ఏఎస్పీ శ్రావణ్ అన్నారు. వేల్పూర్ మండలం జాన్కంపేట్ గ్రామంలో తపాలాశాఖ ఆధ్వర్యంలో శుక్రవారం పోస్టల్‌స్కీంలపై గ్రామస్థులకు అవగాహన కల్పించారు. అంతకు ముందు పోస్టల్‌స్కీంలపై కరపత్రాలను పంపిణీచేశారు. ఈ సందర్భంగా తపాలాశాఖ ఏఎస్పీ శ్రావణ్ మాట్లాడుతూ గ్రామాల్లోని బ్రాంచ్ పోస్టాఫీస్‌లో తమ కుటుంబంలో ప్రతీఒక్కరికి ఉపయోగపడే తపాలాశాఖ స్కీంలు ఉంటాయని, వాటిని కుటుంబసభ్యులందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. జాన్ సురక్ష యోజనలో ప్రధాన మంత్రి జీవనజ్యోతి బీమా యోజన, సురక్షిత బీమా యోజన, అటల్ పెన్షన్‌యోజన, స్పీడ్ పోస్ట్ సర్వీస్, ఆధార్ సర్వీసెస్, జీవన్ ప్రమాణపత్రం, ఆధార్ మనీ ఏటీఎం, పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్, ఒకరి పేరు మీద రూ.500లతో ఎస్‌బీ అకౌంట్ ఓపెన్ చేయవచ్చని, ఇలాంటి అవకాశాలు ప్రజలు ఉపయోగించుకోవాలన్నారు. ప్రమాద బీమాపాలసీలు, అతితక్కువ ధరలకే యాక్సిడెంట్ ఇన్సూరెన్స్ పాలసీలకు ఖాతాలు ఓపెన్ చేసుకోవచ్చని వవరించారు. అనంతరం తపాలా శాఖ ఏఎస్పీ శ్రావణ్‌ను బీపీఎంలు ఘనంగా సనామనించారు.ఈ కార్యక్రమంలో మెయిల్ ఓవారిస్ చంద్రశేఖర్, కేజీబీఈ ప్రిన్సిపాల్ వినోద, గ్రా మకార్యదర్శి మౌనిక, బీపీఎంలు మానస, వేణుగోపాల్, ముత్తెన్న, సుదర్శన్‌గౌడ్, భరత్, కృష్ణమూర్తి, గంగాదర్, భూపతిరావు, దేవిసింగ్, అభిమాన్యు, సాయన్న, సంగీత, రాజేష్, గ్రామాభివృద్ధి. కమిటీ సభ్యులు, మహిళా సంఘాలు, తదితరులు పాల్గొన్నారు.

సీబీఐ అధికారినంటూ బెదిరింపులు

బీర్కూర్, ఆగస్టు 2 : తాను ఢిల్లీ నుంచి సీబీఐ అధికారిని మాట్లాడుతున్నానని మీ కూతురు మా అదుపులో ఉంది అంటూ ఒక సైబర్ నేరగాడు అమ్మాయి తండ్రికి ఫోన్‌చేసి డబ్బులు దండుకునేందుకు ప్రయత్నించాడు. వెంటనే తండ్రి తన కూతురికి ఫోన్ చేసి మాట్లాడారు. తాను ఎవరి అదుపులో లేనని, హైదరాబాద్‌లో రూమ్‌లోనే ఉన్నానని చెప్పడంతో తండ్రి ఊపిరి పీల్చుకున్నాడు. ఈ ఘటన బీర్కూర్ మండలం బరంగేడ్గి గ్రామానికి చెందిన కరంజి మారుతికి ఎదురైంది. వివరాలు ఇలా ఉన్నాయి. బరంగేడ్గి గ్రామానికి చెందిన కరంజి మారుతి కుమార్తె మౌనిక హైదరాబాద్‌లో ఒక కళాశాలలో ఎంబీఏ చదువుతుంది. అయితే జూలై 31న ఒక సైబర్ నేరగా డు మారుతికి ఫోన్ చేశాడు. నేను సీబీఐ అధికారికి ఢిల్లీ నుంచి మాట్లా డుతున్నాను. మీ కుమార్తె మా అదుపులో ఉందని. వెంటనే డబ్బులు పంపాలని, అప్పుడే వదిలేస్తామని బెదిరించాడు. దీంతో షాక్‌కు గురైన మారుతి ఫోన్‌కట్ చేసి మౌనికకు ఫోన్ చేశాడు. తాను రూమ్‌లో ఉన్నానని చెప్పడంతో ఊపిరి పీల్చుకున్నాడు. తనకు ఫోన్ వచ్చిన విషయం కుమార్తెకు చెప్పాడు. సైబర్ నేరగాళ్ల పనిగా గ్రహించాడు. ఆగస్టు 1న సైబర్ నేరగాడు మళ్ళీ తనకు ఫోన్ చేసి డబ్బులు డిమాండ్ చేశాడని మారుతి చెప్పాడు. పోలీసులకు జరిగింది వివరించానన్నాడు.

ముస్తాబైన మైలారం రాజరాజేశ్వర దేవాలయం

నసురుల్లాబాద్, ఆగస్టు 2 : నసురుల్లాబాద్ మండలంలోని మైలారం గుట్ట మీద విరాజిల్లుతున్న రాజరాజేశ్వర స్వామి, వెంకటేశ్వర స్వామి శ్రావణ పూజలకు ముస్తాబు అవుతున్నారని దేవస్థాన కమిటీ గ్రామ ప్రజలు ఒక ప్రకటనలో తెలిపారు. సంతత ధారాభిషేకానికి లక్ష బిల్వపత్రి పూజకు సహకరించే భక్తులు దీక్షిత్ వెంకట్రావ్ పంతులు దుర్గి 9440928379 కు సంప్రదించి కార్యక్రమాలు చేసుకోవాలని గ్రామస్తులు తెలియజేశారు. మన శాంతి జరిపేవారు ఈ శ్రావణంలో జరుపుకోవాలని తెలిపారు.

శాకాంబారి అవతారంలో పెద్దమ్మ తల్లి

నవీపేట, ఆగస్టు 2: మండల కేంద్రంలోని శ్రీ పెద్దమ్మ ఆలయంలో శుక్రవారం అమ్మవారు శాకాంబరి అవతారంలో దర్శనమిచ్చారు. ఆషాడ మాసం చివరి శుక్రవారం కావడంతో అమ్మవారికి వివిధ రకాల కూరగాయలతో అలంకరణ చేశారు. అంతకు ముందు ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకం నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

రోడ్డును బాగు చేయించిన వీడీసీ

సిరికొండ ఆగస్టు 2 : ఎవరో వచ్చి ఏదో చేస్తారని ఎదిరి చేసే కంటే తమకు తాముగా బాగుచేసుకుందామని ముందుకు వచ్చి వీడీసీ సభ్యులు బురదమయంగా మారిన రోడ్డుపై మొరం పోయించి వరద నీళ్ల నిలువకుండా బాగు చేయించారు. సిరికొండ మండలం రామడుగు గ్రామంలో గ్రామ పంచాయతీ చేయించాల్సిన రోడ్డును గ్రామాభివృద్ధి కమిటి సభ్యులు ముందుకు వచ్చి రోడ్డు బాగు చేయించడం పట్ల గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. పాఠశాలకు వెళ్లె మార్గం వద్ద సుమారు యాభై మీటర్ల పొడవు గల రోడ్డు వరుసగా కురుస్తున్న వర్షాలకు రోడ్డుపై నీళ్ల నిలిచి బురద గుంటగా మారింది. బురదలో ఇద్దరు పిల్లలు జారీ పడ్డారు. అధికారులు దృష్టికి తీసికెళ్లిన ఎవరు స్పందించక పోవడంతో శుక్రవారం వీడీసీ సభ్యులు ముందుకు వచ్చి మొరం పోయించి బాగు చేయించారు.

సీఎం అభినందన సభకు తరలిన ఉపాధ్యాయులు

పెద్దకొడప్‌గల్, ఆగస్టు 02 : హైదరాబాద్‌లో ఉపాధ్యాయ సంఘాలు ఏర్పాటు చేసిన సీఎం అభినందన సభకు శుక్రవారం పెద్ద కొడప్‌గల్, జుక్కల్ మండలాల నుంచి ఉపాధ్యాయులు భారీగా తరలివెళ్లారు. ఈ సందర్భంగా పెద్దకొడప్‌గల్ పీఆర్‌టీయూ ప్రధాన కార్యదర్శి కిషోర్ మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులు లేక న్యాయపరమైన చిక్కులతో ఆగిపోయాయని, ముఖ్యమంత్రిగా రేవంత్‌రెడ్డి ప్రభుత్వం కొలువు దీరాక తమ సమస్యలకు పరిష్కారం లభించిందని తెలిపారు. దీంతో ఎన్నో ఏండ్లుగా ఉపాధ్యాయులు ఎదురుచూస్తున్న బదిలీలు, పదోన్నతులు చేపట్టి రేవంత్ ప్రభుత్వం ఉపాధ్యాయుల కోరిక నెరవేర్చిందని తెలిపారు.

బిచ్కుంద : ఇటీవల ప్రభుత్వం చేపట్టిన పదోన్నతుల ప్రకియలో పదోన్నతులు పొందిన ఉపాధ్యాయులు హైదరాబాద్‌కు తరలివెళ్లారు. రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలలో విద్యాభివృద్ధిపై ప్రత్యేకదృష్టి సారిస్తున్నట్లు పీఆర్‌టీయూ ఉపాధ్యాయ సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్ అన్నారు.

సుప్రీం తీర్పు పట్ల సంబరాలు

లింగంపేట, అగస్ట్ 2 : మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరాస్తాలో శుక్రవారం ఎంఆర్‌పీఎస్ నాయకులు టపాసులు కాల్చి, స్వీట్లు పంచుకుని సంబురాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో ఎం ఆర్‌పీఎస్ మండల అధ్యక్షుడు సాయిలు, లెగ్గల రాజు, అల్లూరి, రాజు, అశోక్, అల్లూరి, ఊషయ్య, దుర్గయ్యలతో పాటు ఎంఆర్‌పీఎస్ నాయకులు తదితరులు ఉన్నారు.

మద్నూర్ : ఎస్సీ వర్గీకరణ అంశంలో రాష్ట్రాలకు అధికారం ఇస్తూ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును స్వాగతిస్తూ ఉమ్మడి మద్నూర్ మండల ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు బాలాజీ, తుకారం, కాంగ్రెస్ మండల మాజీ అధ్యక్షులు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

నసురుల్లాబాద్ :ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు రాష్ట్ర ప్రభుత్వాలకు అధికారం కల్పిస్తూ తీర్పు ఇవ్వడంతో బీజేపీ నాయకులు, ఎమ్మార్పీఎస్ నాయకులు, బాబు జగ్జీవన్‌రావు సంఘం నాయకులు నసురుల్లాబాద్ మండల కేంద్రంలో ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పు ఇవ్వడంతో మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి మందకృష్ణ మాదిగ చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు బాలరాజు, బీజేపీ మండల అధ్యక్షులు సున్నం సాయిలు, బీజేపీ, ఎమ్మార్పీఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పెద్దకొడప్‌గల్: 30 ఏండ్లుగా జరుగుతున్న ఎమ్మార్పీఎస్ పోరాటంలో అసువులు బాసిన అమరులకు ఎస్సీ వర్గీకరణ అమలు విజయం అంకితం ఇస్తున్నట్లు ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు రూసేగాం భూమయ్య తెలిపారు. సుప్రీంకోర్టు వర్గీకరణకు అనుకూలంగా తీర్పు ఇవ్వడంతో శుక్రవారం పెద్దకొడప్‌గల్ మండల కేంద్రంలో విజయోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన భూమయ్య మాట్లాడుతు 30 ఏండ్ల పాటు ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యలో ఎన్నో కుటుంబాలకు చెందిన వారు పోరాటం చేశారని, వారందరి కృషి ఫలితమే ఎస్‌సి రిజర్వేషన్ అమలు అయిందని తెలిపారు. ఎస్‌సి వర్గీకరణకు మద్దతుగా సుప్రీంకోర్టు తీర్పు ఇవ్వడంతో జుక్కల్ మండల కేంద్రంలోను ఎమ్మార్పీఎస్ నాయకులు అంబేద్కర్ చౌరస్తాలో సంబరాలు నిర్వహించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు అయిల్‌వార్ మారుతి, నాయకులు గడ్డపువార్ సురేష్, జాదవ్ మారుతి, గంగరాం, సాయికిరణ్, తుకరాం, నాగనాథ్, రాము తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛదనం - పచ్చదనం విజయవంతం చేయాలి

● కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్

కామారెడ్డిటౌన్, ఆగస్టు 2 : రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛదనం- పచ్చదనం అనే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్ అన్నా రు. శుక్రవారం కలెక్టరేట్‌లో స్థానిక సంస్థల అధికారులతో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామాలు, పట్టణాల్లో ఈనెల 5 నుంచి 9 వరకు స్వచ్ఛదనం- పచ్చదనం కార్యక్రమం పేరిట పారిశుద్ధ్యం, వైద్యసే వలు, మంచి నీటి ట్యాంకుల క్లీనింగ్, అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో పారిశుద్ధ్య కార్యక్ర మాల నిర్వహణ, పచ్చదనం పెంపుకు మొక్క లు నాటడం, జ్వర నియంత్రణ చర్యలు తదితర కార్యక్రమాలు నిర్వహించ నున్న ట్లు తెలిపారు. సమావేశంలో డీపీఓ శ్రీనివా స్‌రావు, డీఆర్‌డీవో మన్నె ప్రభాకర్, రంగనాథ్, డీఆర్‌డీఓ చందర్,సీపీఓ రాజారాం పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్

అంగన్‌వాడీ కేంద్రాల్లో తల్లిపాల వారోత్సవాలు

మోస్రా, ఆగస్టు2 : మోస్రా మండలంలోని అంగన్‌వాడీ కేంద్రా ల్లో తల్లిపాల వారోత్సవాలు వారం రోజుల పాటు ఒకటో తేదీ నుంచి ఏడోతేదీ వరకు కొనసాగుతుందని తల్లిపాలల్లో పిల్లల ఎదుగుదలకు, రోగనిరోధక శక్తి ఉంటుందని, ఆరు నెలల వరకు తల్లిపాలే ఇవ్వాలని తల్లిబిడ్డ ఆరోగ్యంగా ఉంటారని సీడీపీవో జానకి ఆదేశాలతో ఈ కార్యక్రమం ఏర్పాటు చేశామని అంగన్‌వాడీ టీచర్లు తెలిపారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు, ఆయమ్మలు, బాలింత మహిళలు, పాలిచ్చే తల్లులు పాల్గొన్నారు.

FAMILY ENTERTAINMENT విజయవంతమైన 44వ రోజు




శ్రీనివాస 70ఎంఎం - నర్సాపూర్ 11.00,2.00,6.00,9.00
సీతారామ 70- ఇల్లందు | శ్రీనివాస 70ఎంఎం - కర్తల్ | బృందావన్ 70 - ఆర్మూర్
PARAM JYOTHI FILMS 9848028739

UNANIMOUS EPIC BLOCKBUSTER
విజయవంతమైన 6వ వారం
తగ్గించబడిన ధరలతో కల్కి చిత్రాన్ని చూసి ఆనందించండి
సింగిల్ స్క్రీన్: 90/-.70/-. 50/-. టికెట్ రేట్స్: మల్టీప్లెక్స్: 110/-. 150/-.
ఏ.ఎం.బి. 150/-. ఏషియన్ సత్యం - 150/-.



సంధ్య 70 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,2.15,6.00,9.15
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
కోణార్క్ 70ఎంఎం - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.30,6.00,9.30 | భ్రమరాంబ 70 ఎ/సి - కూకట్‌పల్లి 11.15,2.45,6.30,10.00
సుష్మ ఎ/సి - వనస్థలిపురం 11.00,6.00 | ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 2.15pm | జ్యోతి 70ఎంఎం - ఆర్.సి.పురం 11.00,2.15,6.00,9.15
తాన్మోరి కాంప్లెక్స్ - ఇ.సి.ఐ.ఎల్ 2.15,9.15 | శ్వేత 70- కాటేదాన్ 6.00pm | వర్తక 70ఎంఎం - అల్వాల్ 11.30,2.30,6.30,9.30 | సాయిపూజ 70 - సూరారం 11.00,2.00,6.00,9.00
ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 3.00,8.15 | PVR ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్ 4.15pm(3D)
ఏ.ఎం.బి. - గచ్చిబౌలి 10.05,1.10,4.05,10.25 | PVR గలేరియా - పంజాగుట్ట 10.40pm(3D)
అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల 10.00,4.30,7.15 | PVR ఐకాన్ - హైటెక్‌సిటీ 1.00pm(3D)
ఏషియన్ సత్యం - అమీర్‌పేట్ 12.50,7.05 | PVR పివిఆర్ - ఎర్రమంజిల్ 7.20pm(3D)
సినీపోలిస్ - ఆర్.సి.పురం 1.15,7.30,10.15 | PVR పివిఆర్ - ముసారాంబాగ్ 4.15pm(3D)
సినీ ప్లానెట్ - కొంపల్లి 1.25,7.25 | PVR ప్రెస్టన్ మాల్ - గచ్చిబౌలి 1.10pm(3D)
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 1.15,7.10,10.25 | PVR ఆట్రియమ్ - గచ్చిబౌలి 4.00pm(3D)
ఏషియన్ రాధిక - కాప్రా 4.25,10.25 | మంజీరామాల్ - కూకట్‌పల్లి 1.50pm
ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ 1.15,7.30 | సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి 1.25pm(3D)
ఎంబెంట్ సినీస్క్వేర్ - నారపల్లి 1.30,7.30 | డిఎస్‌ఎల్ మాల్ - ఉప్పల్ 1.50pm(3D)
శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 6.15pm | సినిమాస్ - బాలానగర్ 1.40pm
షో టైమ్ - చింతల్ 6.30pm | సినిమాస్ - చందానగర్ 4.20pm
లక్ష్మీకళ - మూసాపేట్ 2.15,6.30,9.30 | సినీటౌన్ - మియాపూర్ 1.00pm(3D)
బి.పి.సినిమాస్ - చందానగర్ 4.15,7.15,10.30 | రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 1.00pm
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ 1.45pm | జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి 7.15pm
ఎం.పి మాల్ - కాచిగూడ 10.20pm | మూవీటైమ్ - అమీర్‌పేట 10.00,7.00
జిఎస్‌ఎమ్ - మదీనగూడ 11.15,6.45,10.30 | ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి 1.45pm
నెక్లెస్ సత్వ - కవాడిగూడ 6.55pm | సైబర్‌మాల్ - సనత్‌నగర్ 1.00pm
బిటెక్కా హబ్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 4.00,10.30 | టివోలి - సికింద్రాబాద్ 10.00,1.20,7.25
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 1.00pm | విజయలక్ష్మి - ఎల్.బి.నగర్ 1.30,4.15,7.00,10.30
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 11.10,7.20 | మూవీమ్యాక్స్ - మౌలాలి 12.45,6.45(3D)
GLOBAL CINEMAS RELEASE



BOOK YOUR TICKETS NOW

AMB CINEMAS GACHHIBOWLI, 1:30, 7:15, 10:30 p.m.
PRASADS NTR GARDENS, 11:30 a.m., 4:30, 10:45 p.m.
PVR INOX: CYBERABAD INORBIT MALL - MADHAPUR, 11:00, 4:40, 10:50 p.m. | SUJANA FORUM PRISTAGE MALL - KPHB, 10:10, 4:20, 11:00 p.m. | ICON HI-TECH - MADHAPUR, 11:05, 2:00, 11:00 p.m. | NEXT GALLERIA MALL - PANJAGUTTA, 11:00, 8:00, 11:00 p.m. | IRRAM MANZIL, 11:20, 4:50, 7:50 p.m. | MUSARAMBAGH, 10:50, 4:55, 11:00 p.m. | CENTRAL MALL - PANJAGUTTA, 11:05, 4:25, 11:00 p.m. | RK MALL - BANJARA HILLS, 1:50, 8:00 p.m. | ATRIUM MALL - GACHIBOWLI, 11:00, 1:40, 7:50 p.m. | PRESTON PRIME - GACHIBOWLI, 11:00, 7:55 p.m. | PRISM MALL-GACHIBOWLI, 10:30, 7:30 p.m. | GVK ONE - BANJARA HILLS, 11:30, 7:20, 10:20 p.m. | MP MALL - KACHIGUDA, 10:30, 7:30, 10:30 p.m. | GSM MALL - MIYAPUR, 10:30, 4:30, 10:30 p.m. | SATTVA NECKLACE MALL - KAVADIGUDA, 10:20, 7:50, 10:50 p.m.
Cinépolis: LULU MALL - KUKATPALLY, 11:00 a.m., 4:40, 7:55 p.m. | MANTRA MALL - ATTAPUR, 11:00 a.m., 1:50, 7:40, 10:30 p.m. | CCPL - MALKAJGIRI, 11:00 a.m., 4:40, 11:00 p.m. | SUDHA - SHALIBANDA, 12:00, 2:50, 8:30, 11:20 p.m. | DSL VIRTUE MALL - UPPAL, 11:00 a.m., 4:40, 7:55p.m.
MOVIE TIME GACHHIBOWLI, 3:00, 8:00 p.m.
AAA CINEMAS AMEERPET 1:30, 7:15, 10:30 p.m.
TIVOLI SECUNDERABAD, 2:00, 5:15, 7:50 p.m.
MOVIE MAX AMR MALL MOULALI, 9:30 a.m., 4:15, 11:15 p.m.
APARNA MALL NALLAGANDLA, 1:50, 8:10, 10:55 p.m.

వెల్లనూర్ చౌరస్తాలో చీకట్లు

- జాతీయ రహదారిపై అంధకారం
- యూటర్న్ లేక వాహనదారులకు ఇబ్బందులు
- పట్టించుకోని అధికారులు

నిజాంసాగర్, ఆగస్టు 2 : 161వ జాతీయ రహదారిపై ఎన్‌హెచ్‌ఏ అధికారులు ఊరికో నిబంధనలు పాటిస్తున్నారు. దీంతో గ్రామాలకు వెళ్లే రహదారుల్లో హైవే లైట్లు లేక ప్రజలు ఇక్కట్ల పాలవుతున్నారు. 161 జాతీయ రహదారి కామారెడ్డి జిల్లా వెల్లనూర్ గ్రామ శివారు నుంచి నిర్మాణం జరిగింది. ప్రతి గ్రామానికి వెళ్లే రహదారి వెంట ఎన్‌హెచ్‌ఏ అధికార యంత్రాంగం ఐమ్యాక్స్ లైట్లను ఏర్పాటు చేశారు. వెల్లనూరు గ్రామానికి వెళ్లే ప్రధానచౌరస్తా వద్ద లైట్లు ఏర్పాటు చేయలేదు. గ్రామానికి వెళ్లేవారు కూడలి ప్రతినిత్యం చిమ్మచీకట్లో ప్రజలు వెళ్లాల్సి వస్తుంది. ఎన్నిమార్లు గతంలో అధికారులకు తెలిపినా పట్టించుకున్న పాపాన పోలేదు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు ఐమ్యాక్స్ లైట్ల ఏర్పాటుతో పాటు కూడలి వద్ద లైట్లు ఏర్పాటుచేసి ప్రమాదాలు జరుగకుండా చూడాలని సింగిల్ విండో చైర్మన్ నర్సింహారెడ్డి, మాజీ సర్పంచ్ రమేష్ గౌడ్‌లు విజ్ఞప్తి చేశారు.


ఐమాక్స్ లైట్లు లేని వెల్లనూరు చౌరస్తా

జుక్కల్ క్రీడాకారిణికి ప్రోత్సాహం అందించండి

- అసెంబ్లీలో ఎమ్మెల్యే తోట


అసెంబ్లీలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

పెద్దకొడప్‌గల్, ఆగస్టు 2 : జుక్కల్ నియోజకవర్గానికి చెందిన క్రీడాకారిణి ప్రతిభ వివిధ క్రీడలలో రాణిస్తున్నదని, ఆమె ప్రతిభను గుర్తించి ప్రభుత్వం ప్రోత్సాహకం అందించాలని జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంత్ రావ్ అసెంబ్లీలో ముఖ్యమంత్రికి విన్నవించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తోట మాట్లాడుతూ జుక్కల్ నియోజకవర్గానికి చెందిన ప్రతిభ గత కొన్ని సంవత్సరాలుగా బాక్సింగ్, చెస్ పోటీలలో ఆసియా, ప్రపంచ స్థాయి పోటీలలో ప్రతిభ కనబరుస్తుందని తెలిపారు. జుక్కల్‌లో సౌకర్యాలు లేకున్నా తనకున్న ప్రతిభతో పోటీలలో సత్తా చాటుతుందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రానికి చెందిన నిఖత్‌జరీన్, సిరాజ్‌ల ప్రతిభ గుర్తించిన మాదిరిగానే జుక్కల్ నియోజకవర్గానికి చెందిన ప్రతిభను గుర్తించి ప్రోత్సాహకం అందించాలని సీఎం రేవంత్ రెడ్డికి విన్నవించారు.

ప్రభుత్వ ఉద్యోగాలు ఇప్పిస్తానని మోసం.. ఒకరి అరెస్టు

కామారెడ్డిటౌన్, ఆగస్టు 2 : ప్రభుత్వ ఉద్యోగాలు ఇప్పిస్తానని మోసం చేసిన వ్యక్తిని అరెస్ట్ చేసినట్లు పట్టణ సీఐ చంద్రశేఖర్‌రెడ్డి తెలిపారు. కామారెడ్డి పట్టణంలోని అశోక్ నగర్‌కాలనీలో నివాసం ఉండే చిలుక నవీన్ అనే వ్యక్తితో పాటు అతని స్నేహితులు, బంధువుల వద్ద ప్రభుత్వ కార్యాలయాలలో ఔట్‌సోర్సింగ్ విభాగాలలో ఉద్యోగాలు ఇప్పిస్తానని సుంచు ప్రవీణ్ అనే వ్యక్తి రూ.8లక్షల 45 వేలను తీసుకున్నాడు. ఉద్యోగం ఇప్పించకుండా ఫేక్‌జాబ్ అపాయింట్‌మెంట్ లెటర్స్ ఇచ్చి మోసం చేసి పారిపోయాడని చిలుక నవీన్ భార్య చిలుక జ్యోతి ఫిర్యాదు చేసిందని తెలిపారు. ఫిర్యాదు ఆధారంగా విచారణ చేపట్టగా సుంచు ప్రవీణ్‌ది మెదక్ జిల్లా బచ్చురాజుపల్లి గ్రామంగా గుర్తించామని తెలిపారు. వీరివద్ద డబ్బులు వసూలుచేసి సొంతఅవసరాలకు, విలాసాలకు, ఇతర కుటుంబ ఖర్చులకు వాడుకుని హైదరాబాద్ పారిపోయాడని తెలిపారు. అతనిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించామని తెలిపారు.


నిందితుడు ప్రవీణ్

మాజీ సర్పంచ్‌ల ముందస్తు అరెస్టు

పెద్ద కొడప్‌గల్, ఆగస్టు 02: తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న మాజీ సర్పంచ్‌లకు రావల్సిన బిల్లులు చెల్లించాలంటూ శుక్రవారం పెద్దకొడప్‌గల్, జుక్కల్ మండలాల నుంచి మాజీ సర్పంచ్‌లు నిరసన దీక్షకు తరలి వెళ్లకుండా మాజీ సర్పంచ్‌లను పోలీసులు మందస్తు అరెస్టు చేశారు. పెద్దకొడప్‌గల్, జుక్కల్ మండలాల నుంచి మాజీ సర్పంచ్‌లు హైదరాబాద్‌లో నిర్వహించ తలపెట్టిన నిరసన దీక్షకు తరలి వెళ్లకుండా ఉదయాన్నే వారిని పోలీసులు మందుస్తు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్‌లు మాట్లాడుతూ గ్రామాలను అభివృద్ధి చేసే కార్యక్రమంలో భాగంగా అనేక ఇబ్బందులకు గురై, అప్పులు చేసి గ్రామాలలో పనులు చేశామని తెలిపారు. సర్పంచ్‌ల పదవీ కాలం అయిపోయి నెలలు గడుస్తున్నా తమకు బిల్లులు రావడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తమ బాధను చెప్పుకునేందుకు హైదరాబాద్‌లో నిరసన దీక్ష చేస్తుంటే వెళ్లనీయకుండా తమను ముందస్తు అరెస్ట్ చేశారని వాపోయారు. ప్రభుత్వం ఇకనైనా స్పందించి తమకు రావల్సిన బిల్లులు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు.


మాజీ సర్పంచ్‌లను ముందస్తు అరెస్టు చేసిన పోలీసులు

గాంధారి : మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన తాజా మాజీ సర్పంచ్‌లు చలో హైదరాబాద్, అసెంబ్లీ ముట్టడికి బయలుదేరుతుండగా పోలీసులు ముందస్తు అరెస్టులు చేశారు. మాజీసర్పంచ్‌లు వారికి రావాల్సిన పాతబకాయిలు విడుదల చేయాలని అసెంబ్లీ ముట్టడికి వెళ్తుండగా పోలీసులు ఇలా అరెస్ట్‌చేయడం తగదని అన్నారు. అరెస్టు అయిన వారిలో ఫారుక్, నారాయణ, రాజు, లక్ష్మన్‌లున్నారు.

సీజనల్ వ్యాధులు రాకుండా చర్యలు చేపట్టండి

పెద్ద కొడప్‌గల్, ఆగస్టు 2 : మండల కేంద్రంతో పాటు, మండలంలోని ఆయా గ్రామాలలో సీజనల్ వ్యాధులు రాకుండా చర్యలు తీసుకోవాలని మండల ప్రత్యేక అధికారి కిషన్ అధికారులకు సూచించారు. శుక్రవారం డ్రైడేను పురస్కరించుకుని పెద్దకొడప్‌గల్ గ్రామంలో చేపట్టిన పారిశుధ్య పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కిషన్ మాట్లాడుతూ ప్రస్తుతం వానాకాలం సీజన్ అయినందున వ్యాధులు వ్యాపించే అవకాశం ఉందని వ్యాధులు రాకుండా అధికారులు చర్యలు చేపట్టాలని తెలిపారు. దీంతో పాటుగానే గ్రామాల్లోని ఇండ్లలో ప్రజలు నీరు నిలువ ఉండకుండా చూడాలని అధికారులకు సూచించారు. ప్రజలు ఇండ్లలో నీరునిలువ ఉంచుకుంటే వ్యాధులు ప్రబలే అవకాశం ఉంటుందని ప్రజలకు తెలిపి నీరునిలువ ఉండకుండా అవగాహన కల్పించాలని తెలిపారు. గ్రామంలో పర్యటిస్తూ ఇండ్లలో పనికి రాకుండా నిలువ ఉంచిన నీటిని పారబోయించారు. అనంతరం అంగన్‌వాడీ కేంద్రాన్ని పరిశీలించి చిన్నారులకు అందిస్తున్న పోషకాహారం పరిశీలించారు. కార్యక్రమంలో మండల ఎంపీ వో లక్ష్మీకాంత్ రెడ్డి, పంచాయితీ కార్యదర్శి శ్రీనివాస్ పాల్గొన్నారు.

నసురుల్లాబాద్ : పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మండల ప్రత్యేక అధికారి దయానంద్ పేర్కొన్నారు. శుక్రవారం ఆయన నసురుల్లాబాద్ మండలంలోని పలు వీధుల్లో అధికారులతో కలిసి తిరుగుతూ నిల్వఉన్న నీటిని ఎప్పటికప్పుడు తొలగించాలని గ్రామ ప్రజలకు సూచించారు. అదే విధంగా పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం పరిశీలించి, విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు. అనంతరం మండల పంచాయతీ అధికారి సూర్య కాంత్ మొక్కలు నాటారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి గ్రామస్తులు పాల్గొన్నారు.

భిక్కనూరు: దోమలు వ్యాపించకుండా ఇంటి పరిసరాలలో నీటికుండీలు, ప్లాస్టిక్ వస్తువులతో పాటుగా ఇతరత్రా వాటిల్లో నీరు నిల్వ ఉండ కుండా చర్యలు తీసుకోవాలని భిక్కనూరు మండల వైద్యాధికారిణియే మిమా అన్నారు. శుక్రవారం భిక్కనూరులో డ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాల్లో ప్రతిఒక్కరూ ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడంతో పాటుగా ప్రతిరెండు రోజులకు ఒక్కసారి నీటికుండీలోని నీటిని మార్చేలా, కొబ్బరి బొండాలు, ప్లాస్టిక్ వస్తువులు ఇంటి పరిసరాలలో ఉంచకుండా చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో గ్రామపంచాయతీ పాల్గొన్నారు.

మద్నూర్ : ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని పీహెచ్‌సీ వైద్య సిబ్బంది మండల కేంద్రంలోని ఇంటింటికి వెళ్లి ప్రజలకు అవగాహన కల్పించారు. ఇంటి పరిసరాల్లో నీటినిల్వలు ఉండకుండా చూసుకోవాలని, శుభ్రమైన మంచినీటిని మాత్రమే తాగాలని, బయటి పదార్థాలకు దూరంగా ఉండాలని, ఇంట్లో ఆహారం తినే ముందు కాళ్ళు చేతులు పరిశుభ్రంగా కడుక్కోవాలని ఇంటి ఆవరణలో పాతటైర్లు, తాగి పడేసిన కొబ్బరిబొండాలలో వర్షం నీరునిల్వ ఉండటం వల్ల దోమలు పెరుగుతాయని, వాటిలోని నీటిని తొలగించాలన్నారు. డోంగ్లీ పీహెచ్‌సీ సిబ్బంది మండలకేంద్రంలో ఇంటింటికీ తిరిగి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఆశావర్కర్లు, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.


అంబార్‌పేటలో వ్యక్తిగత పరిశుభ్రతపై వివరిస్తున్న సిబ్బంది

దోమకొండ : మండలంలోని అంబార్‌పేట గ్రామంలోని జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో (వర్డ్)ఉమెన్స్ ఆర్గనైజషన్ ఫర్ రూరల్ డెవలప్‌మెంట్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం 8,9,10వ తరగతి కిశోర బాలబాలికలకు, బాలురకు వేర్వేరుగా శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా సంస్థ కామారెడ్డ డివిజనల్ మానిటరింగ్ కో- ఆర్డినేటర్ ఎస్. రాణి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలన్నారు. కౌమరదశలో జరిగే మార్పులు, శారీరక, మానసిక సామాజిక మార్పులు,ఋతచక్రం గురించి శిక్షణ కల్పించారు. ఈ కార్యక్రమంలో సీసీ వంశీక్రిష్ణా, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

కామారెడ్డిటౌన్ : కామారెడ్డి మున్సిపల్ పరిధిలోని 47వ వార్డులో శుక్రవారం డ్రైడే డ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా కౌన్సిలర్ గెరిగంటి స్వప్నలక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో వార్డులో నీటి నిల్వ ఉన్న వాటర్ సంపు, కుండిలలో,తొట్టిలలో,టైర్‌లలో మురికి నీటిని పార బోశారు. వాటర్‌వాల్వ్ ఉన్న సంపుల వద్ద ఆయిల్‌బాల్స్ వేశారు. వార్డులో దోమల మందు స్ప్రే చేయించి దోమలు గుడ్లు పెట్టకుండా చర్యలు తీసు కున్నామని కౌన్సిలర్ తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది దీప్, అంగన్‌వాడి టీచర్ మంజుల, ఆశవర్కర్ జస్మిత,ఆర్‌పీ అనురాధ పాల్గొన్నారు.

జాబ్ క్యాలెండర్ విడుదల చేయడం హర్షణీయం

కామారెడ్డిటౌన్, ఆగస్టు 02 : రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగుల కోసం జాబ్‌క్యాలెండర్ విడుదల చేయడం హర్షణీయమని కామారెడ్డి నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఐరేని సందీప్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నో సంవత్సరాలుగా గ్రంథాలయాలు, ప్రైవేట్ కోచింగ్ సెంటర్లలో చదువుతున్న నిరుద్యోగులకు ఎప్పుడు నోటిఫికేషన్ వస్తుందో తెలియక నానా అవస్థలు పడేవారని అన్నారు. ఎప్పుడు పరీక్షలు నిర్వహిస్తారో, ఎప్పుడు పోస్టింగ్ ఇస్తారో అనే సందిగ్ధ పరిస్థితుల నుంచి నిరుద్యోగుల్లో మనోధైర్యం నింపుతూ కాంగ్రెస్ ప్రభుత్వం జాబ్ క్యాలెండర్ విడుదల చేసిందని అన్నారు. దీంతో ప్రతి నిరుద్యోగి ఉద్యోగలక్ష్యాన్ని సాధించడం తేలికవుతుందని అన్నారు. ఇంతటి సాహసోపేత నిర్ణయాన్ని తీసుకున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ప్రభుత్వ సలహాదారుడు షబ్బీర్‌అలీ, మంత్రివర్గానికి కామారెడ్డి నియోజకవర్గ నిరుద్యోగుల తరపున ధన్యవాదాలు తెలుపుతున్నామని అన్నారు.

క్రీడాపాలసీని తీసుకురావడం అభినందనీయం

బాన్సువాడ, ఆగస్టు 02 : వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో క్రీడాపాలసీని ప్రవేశపెడుతామని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించడం అభినందనీయమని క్రీడాకారుడు, క్రికెట్ శిక్షకులు పంతులు నరేష్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా నరేష్ మాట్లాడుతూ ప్రభుత్వం క్రీడల పట్ల ప్రత్యేక శ్రద్ధతో ముందుకు రావడం ఆనందంగా ఉందని పేర్కొన్నారు. దీంతో పాటుగానే రాష్ట్రంలో అంతర్జాతీయ ప్రమాణాలతో స్టేడియం నిర్మిస్తామనడం హర్షణీయమన్నారు. విద్యతో పాటుగా క్రీడలకు సీఎం రేవంత్‌రెడ్డి క్రీడలకు ప్రాముఖ్యతనివ్వడంతో గ్రామీణ స్థాయి నుంచి అనేక మంది క్రీడాకారులు వెలుగులోకి వస్తారని తెలిపారు. సీఎం నిర్ణయం వలన రానున్న రోజులలో క్రీడారంగానికి మంచి రోజులు వస్తాయని తెలిపారు.

రోడ్లకు మరమ్మతులు చేపట్టాలని నిరసన


రోడ్డుపై బైఠాయించి నిరసన వ్యక్తం చేసిన యువకులు

మద్నూర్, ఆగస్టు 2 : మండలంలో రోడ్లు అధ్వానంగా మారాయని వాటి మరమ్మతులకు జుక్కల్ ఎమ్మెల్యే లక్ష్మీకాంతరావు కృషి చేయాలని డిమాండ్ చేస్తూ మండల కేంద్రంలోని రోడ్డుపై బైఠాయించి యువకులు నిరసన వ్యక్తం చేశారు. శుక్రవారం మద్నూర్ మండల కేంద్రంలో అధ్వానంగా ఉన్నటువంటి రోడ్డుపై మండల కేంద్రానికి చెందిన యువకులు ఫ్లకార్డు పట్టుకుని నిరసన తెలిపారు. అదేవిధంగా మండల కేంద్రంలో గత ఏడాది సెంట్రల్ లైటింగ్ కోసం నిధులు రాగా ఇప్పటి వరకు పనులు ప్రారంభం కాలేదని, వాటి పనులు త్వరగా ప్రారంభించే విధంగా చూడాలని డిమాండ్ చేశారు. నిరసన కార్యక్రమంలో ముదిరాజ్, రాజుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఖండెబల్లూర్‌లో కూలిన ఇళ్ల పరిశీలన


కూలిన ఇళ్లను పరిశీలిస్తున్న తహసీల్దార్

పెద్దకొడప్‌గల్, ఆగస్టు 2 : మండలంలోని ఖండెబల్లూర్ గ్రామంలో ఇటీవల కురిసిన వర్షాలకు కూలిన ఇళ్లను శుక్రవారం జుక్కల్ తహసీల్దార్ హిమబిందు పరిశీలించారు. కొద్దిరోజుల క్రితం కురిసిన వర్షాలకు గ్రామంలో ఇండ్లు కూలిపోయాయని, బాధితుల ఫిర్యాదుతో కూలిన ఇండ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ హిమబిందు మాట్లాడుతూ ఇండ్లు కూలిపోయిన బాధితులు తమ రేషన్‌కార్డు, ఆధార్ కార్డు, బ్యాంక్ ఖాతా తీసుకుని తహసీల్దార్ కార్యాలయానికి వస్తే పరిహారం అందిస్తామని తెలిపారు. ఆర్ఐ రాం పటేల్ తదితరులున్నారు.

నాందేవ్ మహరాజ్ వర్ధంతి

మద్నూర్, ఆగస్టు 2 : మండల కేంద్రంలో మేరు సంఘం ఆధ్వర్యంలో నాందేవ్ మహారాజ్ 674వ వర్ధంతి కార్యక్రమాన్ని జరుపుకున్నారు. మేరు సంఘం కుటుంబసభ్యులు భక్తి శ్రద్ధలతో భజనలు, కీర్తనలు చేస్తూ తమ కులదైవమైన నాందేవ్ మహారాజ్ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.

'విద్యార్థులను యాజమాన్యాలు వేధిసున్నాయి'

కామారెడ్డిటౌన్, ఆగస్టు 2 : కామారెడ్డి పట్టణంలోని పలు ప్రైవేట్ డిగ్రీ కళాశాలల యాజమాన్యాలు విద్యార్థులను వేధిస్తున్నాయని ఏబీవీపీ హాస్టల్స్ కన్వీనర్ ఖలీల్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సర్టిఫికెట్లు కావాలంటే పదివేల ఫీజు కట్టండని డిమాండ్ చేస్తున్నారన్నారు. ఈ వైఖరిని వెంటనే ఆపివేయాలని లేకపోతే పెద్దఎత్తున ఉద్యమిస్తామని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు కృష్ణ, రాకేష్, అల్తాఫ్ పాల్గొన్నారు.

బాధితుడికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

బీర్కూర్, ఆగస్టు 2 : మండలంలోని చించోలి గ్రామానికి చెందిన బాధిత కుటుంబ సభ్యుడికి శుక్రవారం రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ చైర్మన్ కాసులబాల్‌రాజ్ సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేశారు. చించోల్లి గ్రామానికి చెందిన పెర్క గంగామణి కూతురు జశ్విత అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందింది. చికిత్సకు లక్షల రూపాయలు ఖర్చు అయింది. ఈ మేరకు బాధిత కుటుంబసభ్యులు సీఎం రిలీఫ్ ఫండ్ కోసం దరఖాస్తు చేసుకున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సీఎం సహాయ నిధి నుంచి 27 వేల రూపాయలు మంజూరు చేసింది. ఇదిలా ఉండగా సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును తెలంగాణ రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ శ్రీ కాసుల బాల్‌రాజ్ బాధిత కుటుంబసభ్యుడికి అందజేశారు.

తాగునీటి కోసం రూ.2 కోట్ల నిధులు మంజూరు


చెక్కు అందజేస్తున్న రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ చైర్మన్

బాన్సువాడ, ఆగస్టు 2 : బాన్సువాడ పట్టణంలో తాగునీటి సమస్య పరిష్కారం కోసం అమృత్‌పథకం ద్వారా రూ.2 కోట్ల నిధులు మంజూరు అయినట్లు తెలంగాణ రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాల్‌రాజ్ తెలిపారు. శుక్రవారం బాన్సువాడ పట్టణంలో వివిధ వార్డులలో తాగునీటి ట్యాంక్‌లు నిర్మించడానికి అనువైన స్థలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కాసుల మాట్లాడుతూ బాన్సువాడ పట్టణంలో తాగునీటి సమస్య లేకుండా చూసే బాధ్యత తీసుకుంటానని తెలిపారు.

భిక్కనూరు జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్‌గా జోతిర్మయి

భిక్కనూరు, ఆగస్టు 2 : జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్‌గా జోతిర్మయి రాధాదేవి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇదివరకు పనిచేసిన శ్రీనాథ్ నిజామాబాద్‌కు బదిలీపై వెళ్లగా జ్యోతిర్మయి హైదరాబాద్ నుంచి బదిలీపై వచ్చారు. కాగా కళాశాలలో ఎకనామిక్స్ లెక్చరర్ మహేందర్ బదిలీపై వెళ్లగా లత భిక్కనూరు బదిలీపై వచ్చినట్లు తెలిపారు.

CLASSIFIEDS

కిరాయికి ఇవ్వబడును

NZB బస్టాండ్ ప్రక్కన ఉన్నDS కాంప్లెక్స్ నందు షాప్ నెం.18 గల మడిగె కిరాయికి ఇవ్వబడును. కావలసిన వారు సంప్రదించండి. సెల్: 8121777707, 9848217077 AJZ

WANTED

★ ఒమేగా హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను / పేషంట్స్ / పిల్లలను చూసుకొనుటకు ఇంటి పని వంట పని చేయుటకు వర్కర్స్ / నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనం జీతం 20k. Phone : 8977639662 / 8977639663 AJH-4211

CHANGE OF NAME

I, NYALAM KRISHNA VENI (OLD NAME) R/O H.NO: 5-11-860/1, BESIDE: HANUMAN TEMPLE, YELLAMMAGUTTA, NIZAMABAD, TS. I HAVE CHANGED MY SURNAME AS GUMMULA KRISHNAVENI (NEW NAME) W/O NYALAM SUDARSHAN AJZ

Classifieds
మీ అభిమాన ఆంధ్రజ్యోతి దినపత్రిక కల్పిస్తోంది ఒక చక్కటి అవకాశం
ప్రతి రోజు... క్లాసిఫైడ్స్

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లైయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన /క్లైయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.

మేనేజర్ - ఏడివిటి

-: సంప్రదించవల్సిన నెంబరు :-
కామారెడ్డి : 9985411453

తప్పుడు పత్రాలతో ప్లాటు రిజిస్ట్రేషన్

- అశోక్‌నగర్‌లో ఘటన
- పలువురి అరెస్టు

కామారెడ్డిటౌన్, ఆగస్టు 2 : బతికి ఉన్న వ్యక్తిని చనిపోయినట్లుగా తప్పుడు పత్రాలు సృష్టించడమే కాకుండా ప్లాట్ రిజిస్ట్రేషన్ చేసుకున్న వ్యక్తులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు పట్టణ సీఐ చంద్రశేఖర్‌రెడ్డి తెలిపారు. కామారెడ్డి పట్టణంలోని అశోక్‌నగర్‌కాలనీలో నివాసం ఉండే నరాల జీవన్ రెడ్డికి అశోక్‌నగర్‌లో 200 గజాల ప్లాట్ ఉంది. ఈ ప్లాటును గతనెల 26న కామారెడ్డి పట్టణానికి చెందిన మహ్మద్ సాజిద్‌హుస్సేన్ అనేవ్యక్తి ట్రాక్టర్ సహాయంతో చదును చేయడానికి ప్రయత్నించాడు. దీంతో జీవన్‌రెడ్డి వెంటనే అక్కడికి వెళ్లి ఎందుకు తన ప్లాటును చదును చేస్తున్నావని ప్రశ్నించగా ఈ ప్లాటు నిజామాబాద్‌కు చెందిన అబ్దుల్‌మోసి అనే వ్యక్తి వద్ద కొన్న పత్రాల ను చూపించాడు. జీవన్‌రెడ్డి 2012లోనే చనిపోయినట్లుగా ఒక డెత్‌సర్టిఫికెట్‌ని, అదే విధంగా జీవన్‌రెడ్డి కూతురుగా బగ్గాలి స్రవంతి అనే ఆమెను తీసుకువచ్చి ఒక సెల్ఫ్ అఫిడవిట్ క్రియేట్‌చేసి కామారెడ్డి సబ్ రిజిస్టర్ కార్యాలయంలో మహ్మద్ అబ్దుల్ మోసి పేరుమీద రిజిస్టర్ సేల్‌డీడ్ చేశారు. దీంతో జీవన్‌రెడ్డి తనని మోసం చేస్తూ తాను చనిపో యినట్లుగా తప్పుడు పత్రాలు సృష్టించి, తన కూతురిప్లేస్‌లో వేరో ఆమెను పెట్టి తప్పుడు రిజిస్ట్రేషన్ చేశారని పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. ఫిర్యాదు ఆధారంగా విచారణ చేపట్టగా అబ్దుల్ మోసం అనేవ్యక్తి అతనితో పాటుగా నిజామాబాద్‌లో డాక్యుమెంట్ రైటర్‌గా చేస్తున్న షేక్‌అహ్మద్ నబీ, షకీల్ పెరేజ్, ఖాజా అబ్బాస్, మహ్మద్ ఉస్మాన్‌తో కలిసి నరాల జీవన్‌రెడ్డి యొక్క ప్లాటును మోసపూరితంగా, అతను చనిపోయినట్లుగా వేరేవారి యొక్క డెత్ సర్టిఫికెట్‌ను మార్చివేసి, అహ్మద్ నబీకి పరిచయమున్న బగ్గాలి స్రవంతిని నరాల జీవన్‌రెడ్డి యొక్క కూతురుగా తీసుకువచ్చి సబ్ రిజిస్ట్రర్ ఆఫీసులో రిజిస్ట్రేషన్ చేశారు. అంతేగాక వాళ్లకు అమ్మడం కోసం చదును చేయడానికి కామారెడ్డికి చెందిన సాజిద్ హుస్సేన్‌కు చెప్పారని తెలిపారు. ఈ విషయంలో బాధ్యులైన మహ్మద్ అబ్దుల్ మోసి, స్రవంతి, షేక్ అహ్మద్ నబీలను అరెస్ట్‌చేసి జైలుకు పంపినట్లు తెలిపారు. మిగిలిన వారు పరారీలో ఉన్నారని, వారిని కూడా పట్టుకుంటామని సీఐ తెలిపారు.

'బీజేపీ బలోపేతానికి ముందుకు సాగాలి'

సదాశివనగర్, ఆగస్టు 2 : బీజేపీ బలోపేతానికి ప్రణాళికలు చేసుకుని ముందుకు సాగాలని రాష్ట్ర నాయకుడు మర్రిబాపురెడ్డి అన్నారు. శుక్రవారం మండల శాఖ ఆధ్వర్యంలో కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో గ్రామ, వార్డు మెంబర్ మొదలుకొని ఎంపీటీసీ, జడ్పీటీసీ వరకు ప్రతి గ్రామంలో పోటీలో నిలబడాలని, గ్రామాల్లో ఏవైనా సమస్యలుంటే స్పందించి పైస్థాయి నాయకులకు వివరించి సమస్య పరిష్కారానికి కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రామ్‌రెడ్డి, మండల ప్రధానకార్యదర్శి అమృత భూంరావు, జిల్లా కార్యవర్గసభ్యులు గంగాధర్‌రావు, మండల ఉపాధ్యక్షులు గొల్ల ప్రవీణ్, బాలకృష్ణ, మోహన్‌రాజు, చక్రాధర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ గిరిజన మోర్చ కార్యవర్గం ఏర్పాటు

కామారెడ్డి టౌన్ : కామారెడ్డి జిల్లా బీజేపీ గిరిజన మోర్చ కార్యవర్గాన్ని ఏర్పాటు చేసినట్లు బీజేపీ జిల్లా అధ్యక్షురాలు అరుణతార, ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి తెలిపారు. జిల్లా అధ్యక్షుడిగా బాదవత్ నవీన్‌నాయక్, ఉపాధ్యక్షులుగా మలోత్‌శ్రీను, ఎరుకల రఘు,శంకర్, బానోత్‌రాజు, గుగులోత్ గణేష్, జిల్లా ప్రధానకార్యదర్శులుగా బానోత్ నరేష్, రాథోడ్ రంజిత్, కార్యదర్శులుగా వికలవత్ గోవింద్, గణేష్, బాలునాయక్,మీనాభాయి, కోశాధికారిగా నారాయణ, ఐటీసెల్ కన్వీనర్‌గా బట్టు రాహుల్, కార్యనిర్వాహక సభ్యులుగా లకావత్‌రాజం, బానోత్ మహిపాల్, గబ్బర్‌సింగ్, గూగులోత్ రాజు, బానోత్ మహేందర్, బాలు, లక్ష్మన్, రమేష్, తిరుపతి, రవినాయక్, అనిల్ పాల్గొన్నారు.

తల్లిపాలే బిడ్డకు శ్రేయస్కరం

భిక్కనూరు, ఆగస్టు 2 : తల్లిపాలే బిడ్డకు శ్రేయస్కరమని భిక్కనూరు వైద్యాధికారిణి యేమిమా అన్నారు. శుక్రవారం మండలంలోని పెద్ద మల్లారెడ్డి, రామేశ్వర్‌పల్లి, ఇసన్నపల్లి, భిక్కనూరు మండల కేంద్రంలోని నిర్వహిస్తున్న తల్లివారోత్సవాలు, ఫీవర్‌స్వే కార్యక్రమాన్ని వైద్యాధికారిణీ పరిశీలించారు. ఈ సందర్భంగా వైద్యాధికారిణీ మాట్లాడుతూ ప్రతిరోజు తల్లిపాలు తాగించడంతో బిడ్డకు వ్యాధులు దరిచేరవని, తల్లిపాలు పిల్లలకు శక్తిని ఇసాయన్నారు. ఎలాంటి అపోహలకు తల్లులు గురికావద్దని బిడ్డకు తల్లిపాలే శ్రేయష్కరమన్నారు. కార్యక్రమంలో వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

సదాశివనగర్ ఎస్ఐగా రంజిత్ బాధ్యతల స్వీకరణ

సదాశివనగర్, ఆగస్టు 2 : సదాశివనగర్ నూతన ఎస్ఐగా రంజిత్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇంతవరకు ఎస్ఐగా పనిచేసిన రాజు బదిలీపై పిట్లం వెళ్లగా రామాయంపేటలో ఎస్ఐగా పనిచేసిన రంజిత్ సదాశివ నగర్‌కు వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల శాంతి భద్రతల పరిరక్షణలో ప్రతి ఒక్కరు భాగస్వాములై పూర్తిగా సహకరించాలని తెలిపారు.

రాజంపేట ఎస్ఐగా పుష్పరాజ్

రాజంపేట, ఆగస్టు 2 : రాజంపేట నూతన ఎస్ఐగా శుక్రవారం ఎస్ఐ పుష్పరాజ్ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెదక్‌జిల్లా నర్సాపూర్ నుంచి బదిలీపై రాజంపేటకు వచ్చినట్లు తెలిపారు. మండలంలోని 18 గ్రామాలకు సంబంధించిన ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందిస్తానని తెలిపారు.

దోమకొండ ఎస్సైగా ఆంజనేయులు

దోమకొండ, ఆగస్టు 2:దోమకండ పోలీసుస్టేషన్‌లో శుక్రవారం ఎస్సైగా డి. ఆంజనేయులు బాధ్యతలు స్వీకరించారు. సిరిసిల్ల జిల్లా కోనారావుపేటలో ఎస్సైగా విధులు నిర్వహించిన ఈయన సాధారణ బదిలీపై దోమకొండకు వచ్చారు.కాగా ఇక్కడ ఎస్సైగా విధులు నిర్వహించిన చిందం గణేష్ బదిలీపై సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ పోలీసు స్టేషన్‌కు వెళ్లారు. నూతనంగా వచ్చిన ఎస్సైని పోలీసు స్టేషన్‌లో ఏఎస్సై సుబ్రహ్మణ్యాచారీ, సిబ్బంది శాలువాతో సన్మానించారు.అంబార్‌పేట గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు వినీత్, ఈశ్వర్‌గౌడ్ ఎస్సైని శాలువాతో సన్మానించారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

సదాశివనగర్, ఆగస్టు 2 : మండలంలోని అడ్లూర్ ఎల్లారెడ్డి శివారులో జాతీయరహదారిపై రోడ్డుప్రమాదంలో రెడ్డిపేటకు చెందిన ఆనంద్‌కుమార్ (29) మృతిచెందినట్లు ఏఎస్ఐ గంగాసాగర్ తెలిపారు. రెడ్డిపేటకు చెందిన గంగాసాగర్ ఈకాం ఎక్స్‌ప్రెస్‌లో డెలివరీబాయ్‌గా పనిచేస్తున్నడని తెలిపారు. ద్విచక్రవాహనంపై సదాశివనగర్ వైపువస్తుండగా అడ్లూర్ ఎల్లారెడ్డి శివారులో జాతీయ రహదారిపై వెనుకనుంచి కంటైనర్ ఢీకొనడంతో అక్కడికక్కడే మృతిచెందినట్లు తెలిపారు. భార్య ప్రియాంక ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

రెండు లారీల పట్టివేత

భిక్కనూరు, ఆగస్టు 2: భిక్కనూరులో ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తున్న రెండు లారీలను పట్టుకుని కేసు నమోదు చేసినట్లు భిక్కనూరు ఎస్సై సాయికుమార్ శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ పెద్దపల్లి నుంచి మండలంలోని కాచాపూర్ గ్రామానికి రెండు ఇసుకలారీలు ఎటువంటి అనుమతి లేకుండా ఇసుక తరలిస్తుండగా పట్టుకుని లారీలను పోలీసుస్టేషన్‌కు తరలించి లారీ డ్రైవర్లు, యాజమానిపై కేసు నమోదు చేశామన్నారు. ఎలాంటి అనుమతులు లేకుండా పీడీఎస్ బియ్యం, ఇసుక తరలిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

సినిమా గైడ్ కామారెడ్డి



కామారెడ్డి

శాంతి - ఓసీ
దర్శన్ - శివంభజే
ప్రియా 70 - కల్కి
ప్రియా 70 - రాయన్, బడ్డీ

బాన్సువాడ

మహేశ్వరి - రాయన్
వెంకటేశ్వర - శివం భజే

చికెన్ ధరలు



రకం	:	లైవ్	విత్‌స్కిన్	స్కిన్‌లెస్
సుగుణ (కిలో)	:	160	200	220
వెన్‌కాబ్(కిలో)	:	170	220	230

